నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | జనవరి 24. 2025 | www.navatelangana.com

నేతాజీకి ఘన నివాళి

నవతెలంగాణ- జడ్చర్ల



జననం తప్ప మరణం లేని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన సేవలు అమూ ల్యమైన వని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా గురువారం జడ్చర్ల పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, సుభాష్ చంద్ర బోస్ గారు స్వతంత్ర భారత సమరంలో కీలక పాత్ర పోషించారన్నారు. 1930లలో ఆయన గాంధీ మార్గాన్ని అనుసరించి దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని చెప్పారు. 1938లో, కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికైన నేతాజీ, దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడ్డారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా ప్రభుత్వ ఆర్థిక సహాయం

- మాజీ డీసీసీ అధికార ప్రతినిధి దుశ్యంత్ రెడ్డి.

నవతెలంగాణ- నవాబ్ పేట



పార్టీల అతీతంగా ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక సహాయం అందించి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటుందని డిసిసి మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని కొల్లూరు గ్రామ సమీపంలో ఉన్న సత్రోనిపల్లి తండాకు చెందిన రెండు లక్షల 50 వేల సీఎం రిలీఫ్ ఫండ్ ను చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల రామచంద్రయ్య వెంకటేష్ గౌడ్,హరలింగం ముదిరాజ్ వాసు యాదవ్ రవీందర్ రెడ్డి సేవ్యా నాయక్ రాము లింబ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

అర్హత కలిగినవారందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు రావాల్సిందే

- అభివృద్ధి, సంక్షేమంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదు.

నవతెలంగాణ- బాలానగర్



కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఇంది రమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూ రులో ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకుండా అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరైయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులదేనని స్పష్టం చేసారు.గ్రామ సభలో ప్రభుత్వం నిర్ణయిస్తున్న జాపాలనలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభల్లోగుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగానే గుమ్మల వెంకటేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ, ఇప్పటికీ కూడా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు, గుడిసెలు కన్పిస్తున్నాయని చెప్పారు. వీరిలో కొంత మంది ఇళ్లు లేకపోగా, మరికొంత మందికి రేషన్ కార్డులు లేవని, ఇంకొంత మందికి ఇళ్లు, రేషన్ కార్డులు రెండూ కూడా లేవని తెలిపారు. ప్రస్తుతం అలాంటి వారందరి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అందుకే అర్హత కలిగిన పేదల్లో ఏ ఒక్కరికి కార్డు రాకపోయినా తాను సహించనని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు గ్రామ సభలలో ముందుండి అర్హత కలిగిన వారందరి పేర్లు జాబితాలలో రాయించాలని సూచించారు..

రుసుంపల్లికి బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయం

నవతెలంగాణ-గండీడ్



రుసుంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు ,పై చదువులు చదువు కోవ డానికి,గ్రామస్తులు మండల కేంద్రానికి వెళ్లాలంటే బస్సులు లేక ఆటోలను ఆశ్రయించి ఎన్నోసార్లు ప్రమా దాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. రుసుంపల్లి గ్రామానికి బస్సు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి ని కోరడంతో పరిగి డిపో నుండి రుసుంపల్లి మీదుగా మహబూబ్ నగర్ వరకు బస్సును ఏర్పాటు చేసిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రుసుంపల్లి గ్రామ ప్రజలు అన్నారు.ఈ సందర్భంగా గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే గ్రామానికి ఎమ్మెల్యే బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు.గ్రామ ప్రజలు బస్సు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భీమయ్య,వడ్డే మొగులయ్య,కోస్గి మొగులయ్య,యాదయ్య, సాకలి నర్సింలు, రవి,మధరయ్య,బల్ల నర్సింలు,గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్ సీ ఏ అండర్-14 జట్టుకు జిల్లా క్రీడాకారులు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా - క్రికెట్ క్రీడాకారులు హెచ్ సీ ఏ అండర్-14 బాలుర జట్టులో చోటు దక్కించుకున్నారు. పి.సాయిరాం మెయిన్ టీమ్ కు, సుప్రతిక్ స్టాండ్ బైగా ఎంపికయ్యారు. విజయనగరంలో వచ్చేనెల 6వ తేదీ నుంచి అండర్-14 బాలుర క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. పెవిలియన్ క్రికెట్ క్లబ్ లో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు హైదరాబాద్ లోని నటరాజ్ క్రికెట్ క్లబ్ తరపున ఈ సీజన్ లీగ్ మ్యాచుల్లో ప్రతిభచాటి అండర్-14 జట్టుకు ఎంపికయ్యారు. సాయిరాం లీగ్ మ్యాచుల్లో 341 పరుగులు చేశాడు. అదే విధంగా అండర్-14 ప్రాబబుల్స్ మ్యాచులో 93 పరుగులు చేసి నాటౌట్ నిలిచాడు. సుప్రతిక్ గౌడ్ 16 వికెట్లు తీసి సత్తాచాటాడు. అండర్-14 జట్టుకు వీరి ఎంపికపై పెవిలియన్ క్రికెట్ క్లబ్ కోచ్లు మహబూబ్ పాషా, భరత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అండర్-14 టోర్నీలో మెరుగైన ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో రంజీ, భారత్ జట్టుకు ఆడాలని ఆకాంక్షించారు.

గంజాయి దహనం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా సుమారు రూ: 83,12,250-00 విలువ గల 183 కిలోల 490 గ్రాముల గంజాయి , 3 కేజీల 725 గ్రాముల అల్ఫ్రాజోలం దహనం చేసినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 5 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 183 కిలోల 490 గ్రాముల గంజాయి , 3 కేజీల 725 గ్రాముల అల్ఫ్రాజోలం లను, ఎన్ డి పి చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ షాపూర్ గ్రా. ఖిలాఘనపూర్ మం. వనపర్తి జిల్లా లో దహనం చేసినట్లు ఆమె తెలిపారు. కొందరు అక్రమార్జనలో భాగంగా, గంజాయి సాగు , అల్ప్రాజోల్ విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను సాగు చేసిన, రవాణా చేసిన, అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్బి డీఎస్పీ రమణా రెడ్డి, మహబూబ్ నగర్ 1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, మహబూబ్ నగర్ రూరల్, భూత్పూర్ ఎస్ఐలు పాల్గొన్నారు.



టీయూడబ్ల్యూజే (ఐజేయు)నూతన ప్రెస్ క్లబ్ కమిటి అధ్యక్షుడుగా కృష్ణయ్య

నవతెలంగాణ నవాబ్‌పేట



నవాబుపేట మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం అధ్యక్షుడిగా నవతెలంగాణ రిపోర్టర్ కృష్ణయ్య ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ ఆదేశాల మేరకు జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నవాబుపేట మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు)కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నవతెలంగాణ రిపోర్టర్ కొంగళ్ల కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా జనం న్యూస్ రిపోర్టర్ శ్రీరామ్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నేటి ధాత్రి రిపోర్టర్ కడ్మాన్ కల్లా.శేఖర్, గౌరవ అధ్యక్షులుగా వార్త రిపోర్టర్ కే.శేఖర్, కార్యదర్శిగా వాయిస్ టుడే రిపోర్టర్ బైండ్ల గోపాల్,కోశాధికారిగా లోకల్ గైడ్ రిపోర్టర్ జెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శిగా క్యూ న్యూస్ రిపోర్టర్ అంకూరి స్వామి,ఈసీ నెంబర్ గా ఆకుల. సిద్ధప్ప, జటావత్ శంకర్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దుందుభీలో దొంగలు?

రాబందుల్లా ఇసుక మాఫియా

- అధికారుల అండదండలు పుష్కలం
- మరోసోమాలియాగా మార్చొద్దంటున్న రైతులు
- అక్రమాలపై స్పందించని అధికారులు
- ఇసుక తరలింపును అడ్డుకుంటాం: రైతులు





నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కృష్ణానదికి ఉపనది దుందుబీ నదిలో దొంగలు పడుతున్నారు.రాత్రి పగలు తేడా లేకుండా నిబంధనలను బేఖాతర్ చేస్తూ..మాఫియా చెలరేగి పోతున్నారు.గత రెండేండ్లుగా ఇసుక తరలించడాన్ని నిలిపేయాలని కోరుతూ..పోలీసులు,మైనింగ్, రెవెన్యూ సిబ్బందికి ఎంత మొర పెట్టుకున్నా... పెడ చెవిన పెట్టారు. ఫిర్యాదు చేస్తే... ఒక దారి నుంచి ఇసుక తరలిపోతుంటే మరో దారి నుండి పోలీసులు వచ్చి ట్రాక్టర్లు ఎక్కడ అంటూ పిర్యాదు చేసిన వారిపైనే దాడి చేసే వారు. మైనింగ్, రెవెన్యూ వారిని అడిగితే..మా దగ్గర ఇసుక అక్రమాలను అరికట్టేందుకు సరిపడే సిబ్బంది లేరంటు దాటవేసేవారు. పోలీసులను ఆశ్రయిస్తే...మేము కేవలం శాంతి బధ్రతల విషయంలోనే వస్తా తప్ప ఇసుక అక్రమాలను నిరోధించలేమన్నారు.అయితే ఇసుక అక్రమంగా తలిరించే వారు భవన నిర్మాణ రంగానికి చెంది రియల్ ఎస్టేట్ వారు అధికార పార్టీపై ఒత్తిడి తెచ్చారు.ఇసుక లేనిదే మేము నిర్మాణాలు చేయలేమని కూలీలు పనులు లేకుండా ఉంటున్నారని నాయకుల దగ్గర చెప్పడంతో నాయకులే ఇసుక తరలించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. మైనింగ్, రెవెన్యూ, పోలీసుల ఉమ్మడి సహకారంతో కలెక్టర్‌ను రంగంలోకి దించి ఇసుక అక్రమాలకు శ్రీకారం చుట్టారు. దుందుబీ నది షాద్‌నగర్,బాలనగర్, రాజాపూర్, జడ్చర్ల,ఆవంచ, సిర్సవాడ మేడిపూర్, రామగిరి, ఉప్పునుంతల నుంచి డిండి దాక 110 కిలోమీటర్ల దాక దుందుబీ నది ఉన్నది. ఇది కృష్ణానదికి ఉపనది. సుమారు 25 పీట్ల మేర ఇసుక మేటలున్నాయి.ఇసుక ఆధారంగా వేలాది బోర్లు వేసి 70 వేల ఎకరాలలోవరి,పత్తివేరుశనగ, మక్క వంటి పంటలు సాగు చేసుకుంటున్నారు. గత ఏడాది కాలంగా తాడూరు మండలం మేడీపూర్, పొల్మూరు నుండి ఇసుక తరిస్తూ ఇప్పుడు తెలకపల్లి మండలం రామగిరి,నడిగడ్డ గ్రామాలపై కన్నుపడింది. పంటలు లేక వలసలు పోయే ప్రమాదం ఉందని పలు పార్టీలు నాయకులు తెలిపారు.

ఇసుక తీస్తే ఉద్యమిస్తాం.

మా గ్రామం నుంచి ఇసుక తరలిస్తే... ఊరుకోం. మేము ఇక్కడ వందల ఏళ్ల నుండి ఇసుక ద్వారా బోరు బావులను తవ్వి సాగు నీటిని మళ్లిస్తున్నాం. మీరు ఇసుక తీస్తే...ఈ ప్రాంతం ఏడారిగా మారుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకోకపోతే న్యాయస్థానాలకు ఆశ్రయిస్తాం.

గోవర్ధన్‌రెడ్డి, నడిగడ్డ, తెలకపల్లి మండలం

రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను అక్రమంగా టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. వాగులో వేసిన బోరు బావులు పూర్తిగా ఎండిపోయి సాగు నీటికి కటకట ఏర్పడిందని పలువురు అన్నారు.పోలీసుల మొదలుకొని రెవెన్యూ మైనింగ్ అధికారులకు అనేక సార్లు విన్నవించుకున్నా...చలించని అధికారులు ఇప్పుడు ఇసుక తీసుకెళ్లేందుకు రైతులను ఒప్పించేందుకు తిప్పలు పడుతున్నారు. మా ఇసుక మా వాహనం విధానం ద్వారా చాలాన్ చెల్లించి ఇసుక తీసుకెళ్లేందుకు ఇసుక మాఫియాకు అధికారులు వత్తాసు పలుకు తున్నారు. అయితే ఇక్కడి నుంచి ఇసుక తరలిస్తే.. మరో సోమాలియాగా మారే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఎవరెన్నీ చెప్పినా ఇసుక తరలింపును అడ్డుకుని తీరుతామని రైతులు హెచ్చరించారు. నాయకులు మాత్రం నిర్మాణాలకు ఇసుక అవసరం ఉంటుందని దీన్ని రైతులు అర్థం చేసుకోవాలని నచ్చ చెబుతున్నారు.



అక్రమంగా ఇసుక తరలిపోవడాన్ని మేము వ్యతిరేకిస్తాం

ఇక్కడ నిర్మాణాలు చేయలంటే ఇసుక అవసరం కదా. ఇసుక అక్రమంగా తరలిపోవడాన్ని మేము వ్యతిరేకిస్తాం.అయితే పారదర్శకంగా ఇసుక తరలించేందుకు రైతులు ఈ ప్రాంత ప్రజలు సహకరించాలి. ఎక్కడ అయినా అక్రమాలు జరిగితే అధికారులయ దృష్టికి తెస్తే... చర్యలు తీసుకనేలా చెద్దాం.

కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి ఎమ్మెల్సీ,నాగర్‌కర్నూల్

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులందిస్తాం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని వార్డు నెంబర్ 37 లో 70 లక్షలతో నిర్మించనున్న సి సి రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం శంకుస్థాపన చేసి, కాలనీలో నిర్మాణం చేసిన సిసి రోడ్ ను ఆయన ప్రారంభించారు. వార్డు లోని ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో నూతన షెడ్ నిర్మాణం చేపట్టేందుకు ముడా నిధులతో నిర్మాణం చేపట్టేందుకు ఎస్టిమేట్స్ చేయమని ఆయన అధికారులను ఆదేశించారు. వార్డు లో 5 లక్షల రూపాయలతో రేనో వేషన్ చేసిన మహిళా సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సద్దలగుండు లో జరిగిన ప్రజాపాలన వార్డు సభ లో ముఖ్య అతిథిగా పాల్గొని, వార్డు సభ ను ఆయన పరిశీలించారు,ప్రజలు చేత ఆయన స్వయంగా దర ఖాస్తులు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవ త్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యల్ని తెలుసుకొని వారి సమస్యల్ని పరిష్కరించడం కోసం వార్డు సభ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. పట్టణం లో కేవలం సంవత్సర కాలంలో 150 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ స్వప్న లక్ష్మణ్ యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,నయీం,క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శామ్యూల్ దాసరి, పులిజాల రవికిరణ్, శ్రీనివాస్, విజయ్ కుమార్, రాములు, కురుమూర్తి, బురాన్ వేంకటాచారి , మున్సిపల్ డిఇ నర్సింహా, ఎఇ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ భరోసా పథకం సాయమివ్వాలి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా భూమి లేని వ్యవసాయ కూలీల అందరికి ఇందిరమ్మ భరోసా పథకం సహాయం అందించని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదియాల మోహన్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో భూములేని నిరుపేదల అందరికీ ఇందిరమ్మ భరోసా సహాయం కింద 12 వేల రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు ఇప్పటికే సంవత్సరం గడుస్తున్న కూలీలకు ఎలాంటి సహాయం అందలేదని గడిచినా సంవత్సరంకు సంబంధించిన 12 వేల రూపాయలు ఇప్పుడు ఇస్తానన్న 6000 రూపాయలు మొత్తం 18 వేల రూపాయలు కూలీల ఖాతాల్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు.

కూలీల ఉపాధి హామీ పనులు కనీసం 20 రోజుల పని దినాలు ఉంటేనే ఈ పథకం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరికాదని ఉపాధి హామీ పనికి వెళితే వచ్చే 100 నుండి 150 లోపు మాత్రమే ఆ డబ్బులు భూమి లేని పేదలకు ఏ కోసకు సరిపోదని ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి లేదా ఇతర నిర్మాణరంగ పనులలో కూలీలుగా మారి తమ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు అలాంటి కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం కుంటి సాకుల పేరుతో ఎగ్గొట్టే యోజన చేయడం సరికాదన్నారు తక్షణమే ఇందిరమ్మ భరోసా సహాయం కింద ఇచ్చే డబ్బులకు ఎలాంటి సాకులు పెట్టకుండా గ్రామ సభలో ఎంపికైన కూలీలు ఎంపిక కానటువంటి చాలామంది భూమిలేని నిరుపేదలు ఉన్నారు కాబట్టి వారందరికీ తక్షణమే సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు

క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు కష్టపడి పని చెయ్యాలి : ఎఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ పెరుమాళ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



క్షేత స్థాయిలో కార్యకర్తలు పని చెయ్యాలని ఎఐసీసీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ విశ్వనాథ్ పెరుమాళ్ అన్నారు . ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల పరిచయ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంద ర్భంగా మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలను ఆయనకు పరిచయం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ విశ్వనాథ్ పెరుమాళ్ పరిచయ కార్యక్రమం లో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఆయనకు పరి చయం చేశారు.అనంతరం ఎఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ పెరుమాళ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన వారిని తప్పకుండా గుర్తిస్తుంది అని మీ కష్టం ఎప్పటికీ వృధా కాదని, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథా లయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు వసంత, హన్వాడ మండల అధ్యక్షులు వి.మహేందర్, సిజె బెనహర్ నాయకులు అజ్మత్అలి,సాయిబాబా,రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా సహించేది లేదు :ఎమ్మెల్యే

నవతెలంగాణ -జడ్చర్ల



ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరులో ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా తాను సహించేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు.అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరైయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులు,అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రజాపాలనలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన గ్రామసభల్లో అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగానే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ కూడా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు, గుడిసెలు కన్పిస్తున్నాయని చెప్పారు. వీరిలో కొంత మంది ఇళు లేకపోగా,మరికొంత మందికి రేషన్ కార్డులు లేవని, ఇంకొంత మందికి ఇళ్లు,రేషన్ కార్డులు రెండూ కూడా లేవన్నారు. ప్రస్తుతం అలాంటి వారందరి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఇళ్లు లేని పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హత కలిగిన ప్రతిపేద కుటుంబానికీ రేషన్ కార్డును కూడా అందించాలన్నారు.ఈ కారణంగానే అర్హత కలిగిన పేద కుటుంబాలకు రేషన్ కార్డు రాకపోతే వారు అన్ని విధాలుగా నష్టపోయే అవకాశం ఉంటుందని వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమ పార్టీకి ఓటు వేస్తేనే ఏ పథకమైనా ఇస్తామని ప్రజలను బెదిరించారని, కేవలం రాజకీయ కారణాలతో ఎంతో మంది అర్హులకు అన్యాయం చేశారని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వంలో అలాంటి వివక్ష ఉంద డన్నారు.పదేళ్ల టీఆర్ఎస్,బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణా లకు ఇచ్చింది రూ.93 కోట్లు కాగా, ఏడాది కాలంలోనే తాను తీసు కొచ్చింది రూ.200 కోట్లు అని ప్రస్తావించారు. జడ్చ ర్లకు రావాల్సిన రూ.30 కోట్ల ముడా నిధులను తమ కమీషన్ల కోసం మహబూబ్ నగర్ కు మళ్లించి, జడ్చ ర్లకు తీరని ద్రోహం చేసిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికీ, బీఆర్ఎస్ నేతలకూ అభివృద్ధి సంక్షేమంపై మాట్లాడే అర్హత లేదని ధ్వజమెత్తారు. గురువారం ఆయన జడ్చర్ల మండ లంలోని నస్రుల్లాబాద్, మల్లెబోయిన పల్లి, జడ్చర్ల మున్సి పాలిటీలోని నిమ్మబావిగడ్డ తదితర గ్రాం తాల్లో జరిగిన గ్రామ, వార్డు సభలలో పాల్గొన్నారు.

130 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ- నవాబ్ పేట

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ టీబీ నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ ఆదేశానుసారంగా నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏసీఎఫ్ క్యాంపు చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో నిర్వహించారు.ఈ క్యాంపులో మొత్తం130 మందికి ఎక్స్రే తీశామని తెలిపారు. అదేవిధంగా13మందికి కళ్ల పరీక్షలు చేశామని డాక్టర్ శ్రీజ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సిరెడ్డి ,రామ్మోహన్ శర్మ ,దామోదర్ రెడ్డి ,శివకుమార్, పాండురంగయ్య, సత్యకుమార్, కృష్ణ, వెంకటాచారి ,డిప్యూటీతహిల్దారు బద్రు నాయక్, ఎంపీఓ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది శ్రీనివాసులు,విజయ జయశీల,భవాని సింగ్ ,శరభ లింగం, శ్రీనివాసులు, రాజు పరంజ్యోతి, ఇందిర విజయ భాస్కర్ ,కృష్ణ, స్వాతి ఆశా కార్యకర్తలు అంజమ్మ ,ప్రమీల, నిర్మల, భాగ్యమ్మ పాల్గొన్నారు

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

నవ తెలంగాణ- మిడ్జిల్



అర్హులైన పేద ప్రజల ందరికీ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తహ సీల్దార్ యూపీ రాజు ,ఎంపీడీవో గీతాంజలి, అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వస్పుల, వల్లభరావు పల్లి, కంచనపల్లి, బోయిన్పల్లి, మల్లాపూర్, తదితర గ్రామాలలో గ్రామసభలు నిర్వహి ంచారు. సంద ర్భంగా వారు మాట్లా డుతూ, ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకా లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అంది స్తూనే ఎవరు కూడా ఆందోళనకు గురి కావద్దని ప్రజలకు సూచించారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు మంజూరు కాకుంటే మళ్లీ లబ్ధి దారులు పంచాయతీ కార్యద ర్శులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, దరఖా స్తులను పరిశీలించారు, అనంతరం 2 లక్షల లోపు రుణాలు మంజూరు వివరాలను ప్రజలకు వివరించారు. రుణమాఫీ కానీ రైతులకు కూడా ప్రభుత్వం త్వరలో రుణమాఫీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీ ఓ జగదీశ్వర్, వ్యవ సాయ అధికారి, సిద్దార్థ, ఏపిఎం రామ్‌దాస్ నాయక్, ఏపీవో రాజేష్, శ్రావణ్ కుమార్, మండల శాఖ అధి కారులు, పంచాయతీ కార్యదర్శులు శ్రీని వాసులు, సత్యనారాయణ, రాజలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయిలు, ప్రశాంత్ రెడ్డి, నర్సింలు, బంగారు, తదితరులు పాల్గొన్నారు.

నిరంజన్‌కు మెరుగైన వైద్యం అందించాలి

నవతెలంగాణ నవాబ్ పేట ..

రోడ్డు ప్రమాదంలో గాయపడి అమీర్ పేట్ వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నవాబుపేట మండలం కొల్లూరు గ్రామానికి చెందిన నిరంజన్ ను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శించి,ఆర్థిక సహాయం అందించారు .ఈ సందర్భంగా డాక్టర్లు మెరుగైన చికిత్స చేయాలని మాజీమంత్రి లక్ష్మారెడ్డి అన్నారు .అయన వెంట రఘు గుప్త రఘు గౌడ్ లు ఉన్నారు

విద్యార్థులకు చక్కటి కామన్ డైట్ అమలు

- మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్, ఉద్యాన శాఖ డైరెక్టర్, ఆయిల్ ఫెడ్ ఎండి షేక్ యాస్మిన్ బాషా



నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహ విద్యార్థుల కోసం చక్కటి కామన్ డైట్ మెనూ అమల్లోకి తెచ్చిందని మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్, ఉద్యాన శాఖ డైరెక్టర్, ఆయిల్ ఫెడ్ ఎండి షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సీనియర్ మహిళా ఐఏఎస్ అధికారులు బాలికల వసతి గృహాల్లో బస చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచన మేరకు వనపర్తి జిల్లాకు ప్రత్యేక అధికారిగా మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ బాషా బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి రాత్రి అక్కడే బస చేశారు. గురువారం ఉదయాన్నే విద్యార్థులతో కలిసి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలకు వచ్చిన స్థానిక శాసనసభ్యులు తూడి మెఘారెడ్డితో కలిసి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థుల కోసం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ఇందులో భాగంగానే బాలికల వసతి గృహాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి, కామన్ డైట్ మెనూ అమలు ఏ విధంగా జరుగుతుందో తెలుసుకోవడానికి సీనియర్ ఐఏఎస్ మహిళా అధికారులను బాలికల వసతి గృహాల్లో బస చేసేందుకు ప్రత్యేకంగా పంపిస్తుందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, దాదాపు 200 శాతం కాస్మటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. ఇక్కడ పాఠశాలలో, వసతి గృహంలో మంచి సౌకర్యాలు ఉన్నాయని, ఇక్కడ సిబ్బంది తమ దృష్టికి తెచ్చిన సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం, జిల్లా కేంద్రంలో కేడిఆర్ నగర్ లో ఉన్న తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల వసతి గృహంలోని కిచెన్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. వంట సామాగ్రి నిల్వ కు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థిలతో కాసేపు సంభాషించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ గురించి ఆరా తీశారు.సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జాలుద్దీన్, మైనారిటీ కళాశాల ప్రిన్సిపల్ హావిలా రాణి, ఉద్యాన శాఖ అధికారులు, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువు, క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ వనపర్తి రూరల్

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా మానవ జీవితానికి విజ యరహస్యాలు అని వనపర్తి ఆర్డీవో మానస అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం లోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ లో రిపబ్లిక్ డే పురస్కరించుకుని గురువారం నాడు విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహి ంచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో మానస హాజరయ్యారు. కబడ్డీ, ఖోఖో క్రీడలను ఆమె ప్రారంభించి ఇరుజట్ల కెప్టెన్లను పిలిచి టాస్ వేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, చదువుతోపాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల గొప్పతనం గురించి క్రీడాకారులు తమ జీవితంలో సాధించిన విజయాలపై విద్యార్థులకు వివరించారు. మదర్స్ ల్యాప్ హైస్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థుల జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దే వికాస కేంద్రాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

వనపర్తి రోడ్లో ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపండి

నవతెలంగాణ - మదనాపురం

వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్లో ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపాలని మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణకు మండల బీజేపీ అధ్యక్షులు వంగూరు రామకృష్ణ రెడ్డి అధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు.వనపర్తి జిల్లా ప్రజలందరూ రైలు ప్రయాణం కోసం ఇక్కడి నుంచే వెళ్తుంటారన్నారు.వెంటనే స్పందించిన ఎంపీ పాండిచ్చేరి చెన్నై ఎక్స్ప్రెస్, యశ్వంతపూర్ బెంగళూరు ఎక్స్ప్రెస్, చెంగల్పట్టు ఎక్స్ప్రెస్ లు నిలపడం కోసం రైల్వే మంత్రులతో, అధికారులతో మాట్లాడి వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైళ్ల తప్పకుండా నిలిపేటట్లు కృషి చేస్తానని తెలియజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మదనపురం, కొత్తకోట మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వార్డు సమావేశాలు

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వార్డు సమావేశాలు కొనసాగుతున్నాయి. గురువారం పట్టణంలో ఆరు ఏడు పది వార్డులలో సమావేశాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు ఫారాల వివరాలు ప్రజలకు తెలియజేసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు వినయ్ కుమార్ ,గోవిందు, ఆశన్న ,వ్యవసాయ అధికారి మహేష్,మున్సిపల్ చైర్మన్ చైర్మన్ గాయత్రి, వార్డ్ కౌన్సిలర్లు, మాది వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంధం బాలయ్య సమస్మరణ సభ



నవతెలంగాణ వనపర్తిరూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో తరుణి మినీ ఫంక్షన్ హాల్ లో సామాజిక సేవకులు గంధం చిన్న బాలయ్య సమస్మరణ సభ గంధం నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు ఎండి జబ్బర్, కాంగ్రెస్ నాయకులు బి కృష్ణ, గంధం ప్రసాద్ మాట్లాడుతూ పేద బలహీన వర్గంలో జన్మించి ఇతరులకు ఎంతో సహాయ సహకారాలు అంద జేశారని ఎన్నో సామాజిక కార్యక్రమాలు దేవాలయాలు చర్చిలు, మసీదుల అభి వృద్ధికి సహాయపడ్డారని ఎంతమంది బీదల పెళ్లిళ్లకు విద్యాలయాలకు హాస్పిటల్స్ కు సహాయ సహకారాలు అందజేశారని వారన్నారు

ఘనంగా నారా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- పెబ్బేరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి టీడీపీ జాతీయ కార్యదర్శి మా యువ నాయకుడు నారా లోకేష్42 వ జన్మదిన వేడుకలు పెబ్బేరు శ్రీరంగాపూర్ మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెబ్బేరు మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ మాట్లాడుతు కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా పార్టీకి సరికొత్త జీవం పోసిన "యువగళం"శ్రీ నారా లోకేష్ రాజకీయం అంటే ప్రజలకు సేవ చేసుకునే అవకాశం అని నమ్మే అతికొద్ది మంది రాజకీయ నేతలలో నారా లోకేష్ ఒకరు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కే.రాఘవేందర్ గౌడ్, తిరుమలేష్ ,సితార వెంకటేష్ ,రాజు శెట్టి , కంబాలాపూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సేవా సంఘం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ -వనపర్తి రూరల్



పెద్దమందడి మండలం చిన్న మందడి గ్రామంలో రెడ్డి సేవా సంఘం నూతన భవన నిర్మాణానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు స్పందించిన ఆయన చిన్న మళ్లీ గ్రామ అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తనని గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్య చంద్ర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి, వెంకటయ్య యాదవ్ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

లబ్ధిదారులను గుర్తించాలి : మంత్రి జూపల్లి

నవతెలంగాణ - పానగల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉపాధి హామీ జాబ్ కార్డు కి సంబంధం లేకుండా లబ్ధిదారులను గుర్తించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి పర్యాటక శాఖ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు ఆదేశించారు పానగల్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కొంతమంది కూలీలు ఉపాధి పనుల్లో కూలి తక్కువ వస్తుం దని బయట వ్యవసాయ ఇతర కూలి పనులకు వెళ్లి అరిక డబ్బులు తెచ్చుకోవడం జరుగు తుందన్నారు అలాంటి వారిని ఉపాధి పనులకు రాలేదని వారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అనరువులుగా ఎలా గుర్తిస్తారని అధికారులను ప్రశ్నించారు. పనులకు వెళ్లకుండా భూమిలేని నిరుపేదలకు వర్తింపచేయాలని జిల్లా కలెక్టరును ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలలోనే ఉచితంగా పాఠ్యపుస్తకాలు భోజనం నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన విలబ్దిదారులను ఎంపిక చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ నాలుగు సంక్షేమ పథకాలను అర్హుల కు ఎంపిక చేయడమే గ్రామసభ లక్ష్యం అని,



సభ అనేది ఒక వేదిక అని దీని స్వదిని యోగించుకోవాలని సూచించారు. పానగల్ మండ లంలో 658 రైతులకు 5.30 కోట్ల రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు మండలంలో.25 ఎకరాల సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించడం జరిగిందన్నారు. రెండు షాదీ ముబారక్ 61 కళ్యాణ లక్ష్మి చెప్పులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఉమాదేవి, తహసీల్దార్ ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు



ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలనే గ్రామసభలు

నవతెలంగాణ-వనపర్తిరూరల్

ప్రభుత్వ లక్ష్యాలు అన్యాక్రాంతం కాకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలనే గ్రామసభలు పెట్టడం జరిగిందని దీని ద్వారా ప్రజామోదం పొందటం జరుగుతుందని రాష్ట్ర అధిరి పర్యటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం నాడు ఘనపూర్ మండలంలోని సల్కలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు సంక్షేమ పథకాలపై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకే అందాలని, ఇంకా ఎవరైనా మిగిలిపోయిన, పేర్లు జాబితాలో లేకపోయినా నమోదు చేసుకునేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేవలం వనపర్తి జిల్లాకే 175 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు, అనవసరంగా ఖర్చులు చేసి అప్పుల పాలు కావద్దని, పోషకహారం, తగిన వ్యాయామం చేసుకోవడం వల్ల ఆరోగ్యవంతంగా ఉండవచ్చునని ఆయన అన్నారు. పిల్లలకు ప్రవేట్ పాఠశాలల్లో కాకుండా నాణ్యమైన బోధనలు అందించే ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఆయన సూచించారు.అనంతరం మల్లు రవి మాట్లాడుతూ సల్కలాపూర్ లో ఏర్పాటు చేసిన గ్రామసభ ఒకప్పటి ప్రజా కోర్టునుతలపిస్తుందన్నారు. ప్రజా కోర్టులో న్యాయ అన్యాయాలను విచారించినట్లే గ్రామసభలో నిజమైన లబ్ధిదారుల ఎంపిక ప్రజల ఆమోదంతో రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి తహసీల్దార్, ఎంపీడీవో, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ ,అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవ తెలంగాణ వనపర్తి



జనవరి 25 నుంచి 29వ తేదీ వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలను సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం.డి.జబ్బార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర మహాసభలు మొదటి రోజు వేలాది మందితో బహిరంగ సభతో ప్రారంభమవుతాయ‹ తెలిపారు. ఈ మహాసభక‹ ముఖ్యవక్తలుగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ చుక్క రాములు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తదితరులు హజరౌతారని తెలిపారు. 26వ తేదీన ఉదయం 10 గంటలక‹ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్లో మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే 700 మంది ప్రతినిధులతో మహాసభలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కొన్ని ముఖ్యమైన తీర్మానాలను ఈ మహాసభలో సీపీఐ(ఎం) నాయకత్వం చేయబోతుంద‹ తెలిపారు. రాబోయే బడ్జెట్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయుటక‹ అధిక నిధులు కేటాయించాలన్నారు. ఆత్మీయ ఇందిరమ్మ భరోసా పథకాలన్ని మున్సిపల్, పట్టణ కేంద్రాలల్లో రాష్ట్రం లో రెండు ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం 69 కేంద్రాలలో సీపీఐ(ఎం) లక్ష మంది పేదలు గుడిసెలు వేసుకొని పోరాటాలు చేస్తుందన్నారు. వారం దరికీ 150 గజాల స్థలాన్ని ఇవ్వడంతోపాటు నిధులను కేటాయించి ఇంటినిర్మాణాలను చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో ఉండి 15 శాతం మంది దళితులకు 15 శాతం నిధులను కేటాయించాలన్నారు. అలాగే పది శాతం ఉన్న మైనార్టీలకు పదివేల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాను అమలు చేయాలన్నారు.భవిష్యత్తులో పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) పోరాటాలు చేయడానికి ఈ మహాసభ వేదిక కాబోతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తరపున పిలుపునిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ డిగ్రీకళాశాల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలను సందర్శించి కళాశాల సమస్యలను ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు. తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ 2014లో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు కేవలం 4 తరగతి గదుల్లో ప్రారంభం అయిన కళాశాలకు ఇప్పటికీ సొంత భవనం కూడా లేదు అయితే గతంలో 2016 లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అప్పటి ప్రభుత్వం 5 ఎకరాలకు పైగా భూమిని ఇవ్వడం జరిగింది. అపుడు కొంత నిధులు మంజూరు విడుదల అయ్యాయి. కానీ ఆ విడుదల అయిన నిధులు నిర్మాణానికి సరిపోవు అని తిరిగి వెనకి వెళ్ళాయి. మళ్ళీ ఇప్పటి వరకు ఎలాంటి నిధులు మంజూరు కాలేదన్నారు.

ఇంకా కొంత మంది కళాశాలలో చేరి అక్కడి పరిస్థితులు చూసి తరువాత ఫెస్ లో వేరే కళాశాలకు భదిలీ చేసుకున్నారు. 2020 సం,, తరువాత కళాశాలలోని అని కోర్సులను తీసివేసి కేవలం మాత్రమే పెట్టడం జరిగింది. ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దాదాపు 4 మండలాల నుంచి విద్యార్థులు వచ్చేవారు వారికి ఇపుడు ఉన్నత చదువులకు వనపర్తి కి వెళ్ళలేక చదువును మధ్యలోనే ఆపివేయడం జరుగుతుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేసి ఎత్తివేసిన సైన్స్ కోర్స్ ని తిరిగి ప్రారంభించి ఈ 4 మండలాలలో ఉన్నత చదువులు చదవాలి అనుకునే వారికలను నిజం చేయాలి ఇప్పటికైనా అధికారులు స్పందించ కపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పరమేష్ , ఆంజనేయులు, పల్లవి, మహేష్, పాల్గొన్నారు.

దగడపల్లి గ్రామ సభలో అనరుల పేర్లు వచ్చాయని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నిరసన

నవతెలంగాణ వీపనగండ్ల.

చిన్నంబాయి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో బుధవారం రోజు నిర్వహించిన గ్రామ సభలో అనర్హుల పేర్లు వచ్చాయని తెలంగాణ వైశాఖ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో అరువులైన వారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలని గతంలో అనేకసార్లు మండల స్థాయి అధికారులకు జిల్లా స్థాయిలో ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లు అధికారులు గ్రామసభలో చదివే జాబితాలో లేకపోవడంతో లబ్ధిదారులు ఆందోళనలకు గురయ్యారు అన్నారు. మండల అధికారుల నిర్లక్ష్యం వల్లనే సంక్షేమ పథకాల జాబితాలో అనరుల పేర్లు రావడంపై మండిపడ్డారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా భూమిలేని పేదలకు కాకుండా భూములు వారికి రావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఉపాదా మీ పథకంలో 20 రోజులైనా పని చేసిన వారు అర్హులని చెప్పడం దారుణం అన్నారు. గ్రామాలలో వృత్తిదారుల కుటుంబాలు నష్టపోవడం జరుగుతుందన్న, పట్టణ మున్సిపాలిటీలలో ఉపాధి పనులు లేకపోవడం వల్ల, పట్టణ మున్సిపాలిటీల జీవనం సాగిస్తున్న నిరుపేద కూలీలు ఉపాధి పనులు లేక వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారన్నారు. దీంతో ఆ కుటుంబాల ఆత్మీయ భరోసా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం భూమి లేని



పేదలకు నిబంధనలు లేకుండా పట్టణ మున్సిపాలిటీలో నిరుపేదలకు కూడా నిరుపేదలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో రమణారావుకు గ్రామ సభలో నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు రాముడు చంద్రకాంత్ వెంకటేష్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

- మున్సిపల్ చైర్ ర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి భూమి పూజ చేశారు. దాదాపు 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేసినట్లు ఆమె తెలిపారు. ఇ కార్యక్రమంలో మున్సి పల్ వైస్- చైర్మన్ కర్రెస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేంద్ర గౌడ్, పద్మ వేణు యాదవ్,మేకల సమితి ఎల్లయ్య యాదవ్,చిన్న ఎల్లారెడ్డి,గోపిబాబు,కో ఆప్షన్ సభ్యులు బి.పి ఐజాక్,మాజీ వార్డ్ మెంబర్ మాదాపురం రాములు, సిద్ధి రాముడు,వసంతరావు,జమాపల్లి రాముడు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

జూరాల గ్రామంలో టీబీ పరీక్షలు

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో గురువారం గ్రామ ప్రజలకు టీబీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తిప్పడంపల్లి ప్రాథమిక వైద్యశాల బృందం గ్రామంలో టీబీ లక్షణాలు గల 69 మందికి పరీక్ష నిర్వహించారు. ఎక్స్ రే ద్వారా వారిలో ముగ్గురికి టీపి ఉన్నట్లు గుర్తించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నందకిషోర్ వసంత జిల్లా టీబీ టీం సభ్యులు ఏ సురేందర్ గౌడ్ ప్రమీల ఆరోగ్య కార్యకర్తలు అనంతమ్మ, ఆశా కార్యకర్తలు గోపాలమ్మ సత్యమ్మ ,పద్మ ,భాగ్యమ్మ పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో మంత్రిని కలిసిన నాయకులు

నవతెలంగాణ -మదనాపురం



మదనాపురం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ చాయ్ క్లబ్లో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ మండల కాంగ్రెస్ నాయకులతో పలు అంశాలపై ముచ్చ టించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పర్యటనను ముగించుకున్న దామోదర రాజనర్సింహ మదనాపురం మీదుగా వెళుతున్న నేపథ్యంలో వడ్డే కృష్ణ చాయ్ క్లబ్ దగ్గర కొద్దిసేపు ఆగి దేవరకద్ర,మక్తల్ ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి,వాకిట శ్రీహరితో కలిసి తేనేటి విందును తీసుకున్నారు.కార్యక్రమంలో ఆత్మకూరు ,మదనాపురం మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆడపిల్లల అభ్యున్నతికి ప్రోత్సహించాలి:కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి



సమాజంలో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కేంద్ర ప్రభుత్వం బాలికల అభ్యున్నతికి "బేటి బచావో బేటి పడావో" కార్యక్రమం ప్రారంభించి జనవరి 22వ తేదీకి పదేళ్ళు పూర్తయిన సందర్భంగా మార్చి 8వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా, గురువారం కలెక్టరేట్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా, బేటి బచావో బేటి పడావో కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్లను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నుంచి వెంకటేశ్వర్లు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని చెప్పారు. బాలికల ఎదుగుదలకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, జిల్లా వైద్య శాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచినీరు అందించడమే లక్ష్యం : ఎంపీ

నవతెలంగాణ ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గురువారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం నందు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అమృత్ 2.0 మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహితంగా నిర్వహిస్తున్న ఈ మంచినీటి పథకానికి 17 కోట్లతో నిర్మించడం జరుగుతుందన్నారు. 12 లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకులు ఏర్పాటు చేయడం, మీ కుటుంబాలకు నీటిని పంపిణీ చేయడం ఈ పథకం యొక్క ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 24 గంటలు ప్రజలకు నీరు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, కమిషనర్ శశిధర్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

బూట్లు, టై బెల్ట్లు పంపిణీ

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొత్తం 110 మంది విద్యార్థులకు పూర్వ విద్యార్థి శ్రీమాసుం సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల వార్డెన్ పనిచేస్తు వారి తండ్రి మహమ్మద్ వలి జ్ఞాపకార్థము పాఠశాల విద్యార్థులకు 110 షు, టై, బెల్టుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతు యాపార్ల పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలుస్తున్నారు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యపార్ల పూర్వ విద్యార్థుల సహకారంతో జిల్లాలో ఆదర్శ స్కూల్ గా నిలిచిందన్నారు.కార్యక్రమం రైతు సంఘం నాయకుడు స్వరాజ్యం బాబురెడ్డి, వినోద్, ఉపాధ్యాయులు, వెంకటేశ్వర్లు మోహినొద్దీన్ ఈశ్వర్ రెడ్డి శ్రీధర్, బాలమ్మ, ఇందిర, రమేష్,ఆంజనేయులు, శివాని, అనూష, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామ సభల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

వనపర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభలలో శాంతి భద్రత సమస్య తలెత్తకుండా , ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. గురువారం ఆయన వనపర్తి లోని 25 వ వార్డు ఎన్టీఆర్ కాలనీ 27వ వార్డు సాయి సాయి నగర్ కాలనీ 29వ వార్డు ఆర్టీసీ కాలనీలో వార్డు సభలకు, గ్రామ సభలకు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు . ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శివకుమార్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వీపనగండ్ల : మండల పరిధిలోని తూముకుంట సంపత్రాపల్లి ఓరే శివ, మీసాల వెంకటస్వామి అనుమతి లేకుండా తూముకుంట వాగు నుండి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి ఓనర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక తరలిస్తే కేసు లు నమోదు చేస్తామని పేర్కొన్నారు

శేర్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి పరుచుకుందాం:ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెబ్బేరు

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డిఅన్నారు. గురువారం శ్రీరంగాపురం మండలంలోని షేర్ పల్లి, పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు, యాపర్ల గ్రామాలలో జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొని ప్రసంగించారు. శ్రీరంగాపురం మండలంలోని శేర్ పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుచుకుందామన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ గౌని ప్రమోదిని, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, నాయకులు వీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీహరి, రాంరెడ్డి, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, శేషన్న, జయన్న నరేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

గ్రామానికి చెందిన నాగరాజు గ్రామంలో సిసి కెమెరాను ఏర్పాటు చేసేందుకు 50వేల రూపాయలను ఎమ్మెల్యే,ఎస్సై రామకృష్ణ కి అందజేశారు.శేర్ పల్లి గ్రామంలోని పాఠశాలలో ఉన్న విద్యార్థులకు కాశన్న సాగర్ ప్లేట్లను గ్యాస్ సిలిండరును వంట సామాగ్రిని పాఠశాల యాజమాన్యానికి తూడి మేఘారెడ్డి అందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జనవరి 24, 2025 | www.navatelangana.com

పోరాటాల ఫలితమే రేట్ల పెంపు

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్



నవతెలంగాణ-కొల్లాపూర్

కార్మిక సంఘాల ప్రణాళిక బద్ధ పోరాట పటిమ ఫలితమే సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల పెరుగుదలకు కారణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అన్నారు. గురువారం కొల్లాపూర్ సివిల్ సప్లై గోదాం దగ్గర సివిల్ సప్లై హమాలీల విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పౌర సరఫరా సంస్థలో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికులు ప్రభుత్వంతో పోరాడి కూలీ రేట్లు పెంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, రేట్ల పెంపు జీవోను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించినందు వల్ల విధిలేని పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లై హమాలి కార్మికులు సమ్మెకు దిగారన్నారు. వారం రోజుల పోరాట ఫలితంగా జీవో విడుదల చేసిందన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం సమ్మె విచ్ఛిన్నానికి ఎన్ని కుట్రలు, బెదిరింపులకు పాల్పడిన కార్మిక వర్గం ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగారని అన్నారు. అంతిమంగా కార్మిక ఉద్యమానికి ప్రభుత్వం దిగి వచ్చి జీవో విడుదల చేసిందని అన్నారు.కార్మిక వర్గం ఇదే స్ఫూర్తితో గోదాములకు సొంత భవనాలను నిర్మించాలని, కార్మిక వర్గ ప్రజా తంత్ర హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసే పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ సీవిల్ సప్లై స్టాక్ పాయింట్ అధ్యక్షులు బురాన్, గోపాల్, కుర్మయ్య, బలరాం, మహబూబ్, రమేష్, సుధాకర్, మల్లేష్, మహేష్, స్వామి, లింగస్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలో 8 33/11 కెవి సబ్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు కల్వకుర్తి విద్యుత్ ఏఈ శ్రీనివాస్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 132/33 కెవి సబ్ స్టేషన్‌లో బస్‌బార్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వెల్దండ మండలంలోని రాచూర్, బొల్లంపల్లి, కల్వకుర్తి మండలంలోని తర్నికల్, వంగూరు మండలంలోని పోల్కంపల్లి, సోలార్, హల్దీ రామ్, షైనింగ్ సన్ 33/11 కెవి సబ్ స్టేషన్‌ల పరిధిలో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో విద్యుత్ సిబ్బందికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం : విద్యుత్ ఏఈ

నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోగల తాళ్లపల్లి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పనులు జరుగుతుండడం వలన శుక్రవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల మధ్య తాళ్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ శాంతన్ తేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని కోరారు.

విద్యుత్ షాక్‌తో మాజీ ఎంపీటీసీ మృతి




నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలంలోని మారేడుమాన్ దిన్నె గ్రామ మాజీ ఎంపీటీసీ మంగమ్మ భర్త పాల్త్యావత్ అము నాయక్ శుక్రవారం తన వ్యవసాయ పొలం లో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వేడుకరావుపల్లి తండాకు వెళ్ళి మృతుని పార్థిక దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, దేవుని తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ వి.సత్యం, మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ రవి కుమార్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మైసమ్మ, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ శ్రీధర్ రావు, మాజీ సర్పంచ్ బాలు నాయక్, మాజీ ఎంపీ టీసీ తమటం వెంకటస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ రాంలాల్, మాజీ సర్పంచ్ అరవింద్, సుదర్శన్, నాయకులు, కుటుంబ సభ్యులున్నారు.

అర్ధరాత్రి గుప్త నిధుల తవ్వకాలు

- భయాందోళనలో గ్రామ ప్రజలు

నవతెలంగాణ-తాడూరు




గుప్త నిధులు తవ్వకాలు బుధవారం రాత్రి తాడూరు మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో ఉన్న ఓ ఇంట్లో అర్ధరాత్రి శబ్దాలు అగరావతీయులు గడ్డ పార శబ్దాలు రావడంతో చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారు చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకునే లోపే గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తప్పించుకొని వెళ్లిపోయారు. ఇలా మండల వ్యాప్తంగా తరచూ ఏదో గుప్త నిధుల వేటలో కొనసాగుతూనే ఉన్నాయి. ఈ గుప్తనిధుల గుట్టు విప్పవలసిన అవసరం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. పోలీస్ యంత్రాంగం అధికారులు గుప్త నిధుల తవ్వకాల చేసే వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు. సమాచారంపై చార్జి ఎస్ఐ ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

డబ్బులు చెల్లించాలని విద్యార్థుల నిరసన



తెలకపల్లి : ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ డబ్బులు చెల్లించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని ఆర్‌జి.రెడ్డి జూనియర్ కళాశాల, గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాలల విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి మండల పురవీధుల గుండా నిరస న తెలుపుతూ మండల కేంద్రంలోని దేశ నాయకుల విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత 4ఏండ్లుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో అధ్యాపకులకు వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని విద్యార్థుల పరిస్థితిని గమనించి పెండింగ్‌లో ఉన్న నాలుగేళ్ల పెండింగ్ డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి'



ఊరుకొండ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆనాటి నుంచి పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో రూ.20 లక్షల నిధులతో 5 వార్డు ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లను నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ముచ్చర్లపల్లి గ్రామస్తులు జడ్చర్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార జంగయ్య, మాజీ వార్డ్ నెంబర్ ధార రాధాకృష్ణ, దేవాలయ కమిటీ డైరెక్టర్ దార బంగార య్య, కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ యాదవ్, వెంకటయ్య, దార చెన్నయ్య, ధార జంగయ్య, దార రాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బల్మూరు



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని కొండ నాగుల గ్రామంలో మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ నాల్గవ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని కొండనాగుల గ్రామంలో సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని 25వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి భాస్కర్ కోరారు. బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని హామీల పట్ల మహాసభలలో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించి ఉద్యమ కార్యాచరణ రూపొందించబోతున్నామని అన్నారు. సీపీఐ(ఎం) నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నవతెలంగాణ-బల్మూరు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం బల్మూరు మండలం తుమ్మెన్ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని, ప్రజలు ఎవరు కూడా అయోమయం గందరగోళానికి గురి కావద్దని సూచించారు. ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామ సభలలో అందుబాటులో ఉండి దరఖాస్తుల స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : కాంగ్రెస్ ప్రజా పాలనలో నిజమైన పేద ప్రజలకే సంక్షేమ పథకాలు అందుతాయని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. కల్వకుర్తి మండలంలోని కురుమిద్ద గ్రామంలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామసభలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, దామోదర్ గౌడ్, తహసిల్దార్ ఇబ్రహీం ఆయా శాఖల అధికారులున్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల బోయినపల్లి గ్రామసభలో కలెక్టర్ బడావత్ సంతోష్ పాల్గొన్నారు. రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల కొరకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలున్నారు.

కొల్లాపూర్ : ప్రజా పలనలో అపోహలకు పోవద్దని లబ్ధిదారులకు పథకాలు అమలవుతాయని పురపాలక సంఘం చైర్మన్ మేకల రమ్య నాగరాజు వార్డు మహిళలకు తెలిపారు. గురువారం 8వ వార్డులో ప్రజా పాలన వార్డు సభలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబదించి సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వరిగెల లక్ష్మీ, వేణుగోపాల్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పాలన వార్డుసభలో స్పెషల్ ఆఫీసర్ మన్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ వేణుగోపాల్ యాదవ్, కురుమయ్య నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : అర్హులైన పేదవారి అందకీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సంక్షేమ పథకాల ఎంపికలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో జరిగే గ్రామసభను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన పాటు కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ హాజరయ్యారు. వీరిని మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాని అందించారు. అలాగే మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభకు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రం, ప్రత్యేక అధికారి ఎంపీఓ లింగయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ డి.బాలస్వామి, మాజీ ఎంపీటీసీ డి.రవికుమార్, మాజీ ఎంపీపీ లక్ష్మణ్ గౌడ్, మాజీ సర్పంచ్ వి.సత్యం, గంట్రావ్ పల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, చెన్నపురావుపల్లి మాజీ సర్పంచ్ వెంకటస్వామి, నక్కలపల్లి గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లేష్, సెక్రటరీ నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అవసలికుంట నరసింహ, డి.లక్ష్మీకాంతం, గ్రామ వార్డు మెంబర్స్, ఏఈఓ రవీందర్, గ్రామ సెక్రెటరీ దేవా, గ్రామ కాంగ్రెస్ నాయకులు పి.భీమ్ రెడ్డి, బొల్లె ఈశ్వరయ్య,



వి.బాలింగ చారి, బై రాముడు, జంగం పెద్ద నాగరాజు, గ్రామ రాంప్రసాద్, ఎం.శంకర్, వి.స్వామి, వార్డ్ సభ్యులు, మొట్టే కుర్మయ్య, సి.భాస్కర్, ఎం.సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శేఖర్, రవీందర్ రెడ్డి, కుమార యశోద, కాళ్ళ రేణుక, కొత్త కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : నిజమైన అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అడిషనల్ కలెక్టర్ అమరేందర్ అన్నారు. గురువారం మండల మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 సంక్షేమ పథకాలకు సంబంధించిన గ్రామ సభ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీనివాసులు, డీటీ లక్ష్మణ్, ఏఈఈ మల్లేష్, పంచాయతీ కార్యదర్శి ఉమా, టెక్నికల్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తాడూర్ : మండలంలోని గోవిందాయపల్లి, ఐతోల్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 సంక్షేమ పథకాలకు సంబంధించిన గ్రామ సభలను నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.ఆంజనేయులు, గ్రామ ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఏఈఓ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందజేయాలని ఉద్దేశంతో ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలు సేకరించాలని గ్రామసభలు ఏర్పాటు చేశారు. మండల పరిధిలో మాత్రం అధికారుల నిర్లక్ష్యమా పాలక మండలి బడా నాయకుల నిర్లక్ష్యమా తెలియదు కానీ, అర్హులు కానీ, ఎక్కువ భూమి ఉన్నవారికి, సంపన్న వర్గాల వారికి ఈ పథకాలను పట్టం కడితే ఎట్లా అని అర్హులైన కొంత మంది గ్రామ సభలో ప్రశ్నించి అల్లర్లు సృష్టించి రచ్చ రచ్చ చేస్తున్న వైనం వంగూరు మండల కేంద్రంతో పాటు వెలుమల్లపల్లి, సర్వారెడ్డిపల్లి తండా ఇప్పటివరకు గ్రామ సభలు ఏర్పాటు చేసిన అన్ని గ్రామ పంచాయతీలలో గొడవకు దిగుతున్న లబ్ధిదారులు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకొని దీనిని సరిచేయాలని పలువురు కోరారు.













గుడ్డ నర్వలో గ్రామసభ రసభస..



బిజినేపల్లి : మండలంలోని గుడ్లనర్వ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్ లాంటి పథకాలను గ్రామ సభల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజల ముందు చదివి వినిపించే సందర్భంలో గ్రామసభ గందరగోళంగా మారి సభను సక్రమంగా నిర్వహించలేకపోయామని అధికారులు తెలిపారు. అదేవిధంగా రైతు రుణమాఫీ ఇంకా చాలామందికి రాలేదని, అదేవిధంగా భూమి ఉన్నా కూడా ఆత్మీయ భరోసాలో పేరు ఉండడం ఏంటని ప్రజలు అధికారులను నిలదీశారు. అదేవిధంగా విదేశాలలో ఉండి కూడా రేషన్ కార్డులను పొందడమేందని, ఊళ్లో ఉంటూ రేషన్ కార్డుకు అర్హుడను అయినా మాకు రేషన్ కార్డు రాలేదని చాలామంది అధికారులను నిలదీశారు. అదేవిధంగా గ్రామసభ నడుస్తున్న సందర్భంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు మధ్య మాటల యుద్ధం జరిగింది. మీరు అధికారంలో ఉండి ఏం చేశారని అధికార పార్టీ వాళ్లు మీరు అధికారంలో ఉంటూ ఏంచేశారు. చెప్పాలని ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీని నిలదీయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు కొంత అసహనానికి గురై సమావేశాన్ని ముగించుకుని వెళ్ళిపోయారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కుర్మయ్య, జూనియర్ అసిస్టెంట్ రేఖ, పంచాయతీ రాజ్ ఆఫీసర్ వరలక్ష్మి, ఏఈఓ విష్ణువర్ధన్, గ్రామ మాజీ సర్పంచులు మహేష్ రావు, రామచందర్, భీమని వెంకటయ్య మాజీ ఎంపీటీసీ గూడ కాశన్న, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లేట్ల బాలస్వామి, ఆర్.మన్యం, అతినారపు సంజీవ, భీమ్లా నాయక్, గొల్ల రాజు, రామస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనమందించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కలెక్టర్ కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన విద్యార్థులతో మమేకమై భోజనం చేయడమే కాకుండా, వారి అభ్యాస పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం, వారి సమస్యలు తెలుసుకోవడం ద్వారా, ఆచరణాత్మక పరిష్కారాలను సూచించినారు. అంతేకాకుండా, భోజనం తయారుచేసే సిబ్బందిని వ్యక్తిగతంగా ప్రశంసించడం ద్వారా వారు చేసే సేవకు గౌరవం చూపించారు. విద్యార్థుల కోసం ప్రతిరోజూ రుచికరమైన, పోషకమైన భోజనం అందించాల్సిందిగా వంట సిబ్బందిని ప్రోత్సహించడం, ముఖ్యంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు మొబైల్ ఫోన్ బహుమతిగా అందజేస్తానని హామీ ఇచ్చి, విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. కలెక్టర్ విద్యార్థులకు కష్టపడి చదువుకోవడం ద్వారా తమ కుటుంబానికి, పాఠశాలకు, కొల్లాపూర్ ప్రాంతానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఇలా విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా, వారి భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని తెలిపారు. కలెక్టర్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విజయం కోసం మరింత మెరుగైన వసతులు కల్పించడంపై చర్చ జరిపిన కలెక్టర్, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలను పరిశీలించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉండే సౌకర్యాల ప్రాముఖ్యతను పాఠశాల సిబ్బందికి వివరించి, మెరుగైన ఫలితాలను సాధించేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ బన్సీలాల్, తహసిల్దార్ విష్ణువర్ధన్ రావు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.



లబ్ధిదారుల ఎంపికలో అధికారులు విఫలం

- అర్హులకు న్యాయం జరగకపోతే ఆందోళనకు సిద్ధం
- వ్య.కా.సం. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రంలో గ్రామసభ నిర్వహించిన నాటి నుంచి నేటి వరకు అర్హుల లబ్ధిదారుల ఎంపికను పరిశీలిస్తే అధికారులు అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో విఫలమైనట్లు గుర్తించామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ అన్నారు. గ్రామ సభలో నిర్వహించిన లబ్ధిదా రుల పరిశీలనలో ఎన్నో అవకతవకలు ఉన్నప్పటికీ పలు డిమాండ్ల కూడిన తీర్మానాన్ని అధికారులకు అందజేశామన్నారు. అప్పటినుంచి నేటి వరకు అధికారులు సరైన లబ్ధిదారుల ఎంపికను చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అదేవిధంగా మండలంలో ఆత్మీయ భరోసా పథకంతో వ్యవసాయ కూలీలకు అందించే రూ.12వేల పథకంలో కూడా విడుదలైన పేర్ల లిస్టులో సరైన లబ్ధిదారులు లేకపోవడం ఆందోళనకు గురి చేస్తుందన్నారు. ఈ పథకంలో తండ్రి పేర భూమి ఉంటే కొడుకులకు, కోడళ్ళకు భూమి లేనట్లుగా గుర్తించి కొందరికి అనుకూలంగా ఉన్న వారి పేర్లనే గుర్తించి ఈ పథకంలో ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ విషయంపై అధికారులు త్వరగా స్పందించి సరైన లబ్ధిదారులను గుర్తించకపోతే తొందరలోనే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలైన లబ్ధిదారులను గుర్తించి ఆందోళన చేపట్టడానికి వెనకాడబోమని హెచ్చరించారు. నిరుపేదలైన లబ్ధిదారులకు న్యాయం చేకూర్చకుండా అధికారులు తాత్సారం వహిస్తే కలెక్టర్ దాకా వెళ్లి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి నిరుపేదలను గుర్తించి పథకాల అమలుకు సహకరించాలని కోరారు.

సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ఉద్యమిధం : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-తాడూర్

సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ఉద్యమిద్దామని, సమరశీల పోరాటాల ద్వారానే ఆంగ్లేయులను ఈ దేశం నుంచి తరిమి కొట్టగలమని తలంచి, పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు. గురువారం స్థానిక మహేంద్రనాథ్ చౌరస్తాలో(కొల్లాపూర్ చౌరస్తా) సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి నిర్వహించారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖుడైన సుభాష్ చంద్రబోస్ అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ అనే రాజకీయ వామపక్ష పార్టీని స్థాపించి ఆంగ్లేయ పాలనపై తన పోరాటాన్ని కొనసాగించాడు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, డీవైఎఫ్ఐ నాయకులు రమేష్, మహేంద్ర, బాలు, శివ, బాల రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు,

బిజినేపల్లి : మండలం పరిధిలోని గుడ్డ నర్వ యూపీఎస్ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నివాళులర్పించడం జరిగింది ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఇతర ఉపాధ్యాయులు పూలు వేసి విద్యార్థులు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, హైమావతి, శ్రీలత, రాకేష్, సుబ్బయ్య ఆనందు, పాల్గొన్నారు.



మంత్రి అండదండలతోనే ఆగడాలు

- నిందితులను అరెస్టు చేసి బాధితులకు అండగా నిలవాలి
- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మంత్రి జూపల్లి కృష్ణారావు అండదండలతోనే జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గంలో మంత్రి అనుచరుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వెంటనే ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన బాధితులకు అండగా నిలిచి అందుకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కోడేరు మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి నరసింహను ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రోజురోజుకు అధికార పార్టీ కార్యకర్తల, నాయకుల ఆగడాలు పెరిగిపోతున్నాయని కూలీ నాలి పని చేసుకుని పోగు చేసుకున్న డబ్బుతో కొన్న ప్లాటును రిజిస్ట్రేషన్ చేయకుండా మంత్రి జూపల్లి అనుచరుడు వేధించడం వల్లే ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తెలిపారు. సంఘటన జరిగిన పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు కేసు నమోదు చేసి విచారణ జరిపించకుండా నిందితుడిని అరెస్టు చేయకుండా జాప్య చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఇలాంటి సంఘటనలు జరగడం దారుణమని వెంటనే ముఖ్యమంత్రి, డీజీపీలు స్పందించి కేసులు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. పెద్దకొత్తపల్లి ఎస్సై అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారు చెప్పిందే వేదంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారని విరుచుకుపడ్డారు. అధికారులు తమ పాలనలో ప్రజలకు నమ్మకం కలిగించాలని పోలీసులు సివిల్ అంశాలలో కూడా తలదూలుస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి అరాచకాలు మానుకోకపోతే ప్రజల పక్షాన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాష్ రావు, నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మాదాసి కురువ విజయ్, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు గణేష్ రావు, కోడేరు మండల అధ్యక్షులు సూర్య రాజశేఖర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహ, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు నాగరాజు, మాజీ ఎంపీటీసీ రేణుక నాగరాజు, పెద్దకొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నాగర్‌కర్నూల్ జిల్లా డీఐఈఓ వెంకటరమణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి, లెక్చరర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన విద్య ప్రణాళికలను, రికార్డులను, విద్యార్థుల హాజరు, యూనిట్ టెస్టు పరీక్షల రిజల్ట్స్, వార్షిక పరీక్షలకు ప్రిపరేషన్, విద్యార్థుల లాంగ్ ఆబ్సెంట్ గురించి తనిఖీ చేసి అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాక రిజల్ట్స్ శాతాన్ని పెంచాలని ఆయన సూచించారు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగర్‌కర్నూల్ జిల్లాలో చక్కటి విద్యను అందిస్తూ ప్రిన్సిపాల్, లెక్చరర్స్ సమిష్టి కృషితో మంచి ఫలితాలను సాధిస్తుందని, భవిష్యత్తులో జరగబోయే వార్షిక పరీక్షల్లో 100శాతం రిజల్ట్స్ తేవాలన్నారు. కళాశాలకు కావాల్సిన సైన్సు ప్రాక్టికల్స్ మౌళిక సౌకర్యాలు, సీసీ కెమెరాలు ఏర్పాటును పరిశీలించారు. అనంతరం స్టడీ అవర్స్‌లో ఉన్న విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు రెగ్యులరుగా హాజరై, భయం లేకుండా బాగా చదవాలని పరీక్షలు మంచిగా రాసి 100శాతం రిజల్ట్స్ తీసుకొని కల్వకుర్తి కళాశాలకు ఇంకా మంచి పేరు తేవాలన్నారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి కళాశాలలో విద్యార్థులకు చక్కటి యూనిఫామ్, ఐడి కార్డ్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించేలా కృషి చేస్తున్నారని, లెక్చరర్స్ టీమ్ స్పిరిట్‌ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు సదానందం గౌడ్, మహబూబ్ అలీ, మల్లేష్, భీమేష్, రాజేష్, బాలరాజ్, శ్రీనివాస్, మల్లికార్జున్ పరశురాం, శ్రీనివాస్, జుబేర్ గిరిబాబు, లక్ష్మీకాంత్ సాగర్ ఉన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవ తెలంగాణ - ఊట్కూర్

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాటి శ్రీహరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. మండలానికి సాగునీరు అందించడమే తన కర్తవ్యమన్నారు. పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణానికి , గ్రౌండ్ కోసం స్థలాన్ని పరిశీలిస్తే నిధులు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్ స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి , లింగం, కొక్కు శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించాలని నిరసన..

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని బీజేపీ నాయకులతోపాటు గ్రామస్తులు కోరారు. గురువారం అధికారులు గ్రామసభ నిర్వహిస్తున్న సమయంలో గ్రామసభ ఆవరణ బయట రోడ్డుపై కొంతమంది గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు , ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన చేస్తున్న విష యాన్ని తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని వారితో మాట్లాడుతుండగా కొంతసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది.అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని నినాదాలు చేశారు.

జాబితాలో పేర్లులేనివారు..

ఆందోళన చెందొద్దు : తహసీల్దార్



నవ తెలంగాణ - ఊట్కూర్

అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, జాబితాలో పేరు లేని వారు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని తహసీల్దార్ చింతా రవి అన్నారు. గురువారం మండల పరిధిలోని పులి మామిడి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా త్వరలో ప్రభుత్వం ప్రారంభించనున్న ప్రభుత్వ పథకాలు రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఇళ్లగురించి అధికారులు వివరించారు. వాటికి సంబధించిన లబ్దిదారుల ముసాయిదా లిస్ట్ సభలో చదివి వినిపించారు . కొత్తగా వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు మంజూరు చేయాలని ఏఓకు వినతి



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో అర్హులైన పేదలకు ఇళ్ల జాబితాలో పేర్లు రాకపోవడంతో కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏవో జయసుధకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో అర్హులను గుర్తించేందుకు నిర్వహించిన సర్వేలో అర్హులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. క్యాతన్ పల్లి గ్రామంలో పూరి గుడిసెలు, భారీ వర్షాలకు కూలిన ఇళ్ల లబ్దిదారులకు అర్హుల జాబితాలో పేర్లు రాలేదని అన్నారు. నాయకులు చెప్పిన వారి పేర్లు వచ్చే విధంగా సర్వే చేసిన గ్రామ కార్యదర్శి, తప్పుడు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందించి క్యాతన్ పల్లి గ్రామంలో రీ సర్వే నిర్వహించి అసలైన పేదలకు ఇళ్ల మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివ కుమార్, మద్దూర్ రాజు, జుట్టు నర్సిములు, కిష్టప్ప, కాశప్ప, బన్ని, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని తాటికుంట గ్రామంలోని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు , మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్, బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు.. తాటికుంట గ్రామానికి చెందిన పెద్ద మధు సుదన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వీరేశ్ ఆధ్వర్యంలో గురువారం వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద మధుసూదన్‌గౌడ్ మాట్లాడుతూయువతను విద్య, క్రీడారంగాల్లో ప్రోత్స హించేందుకు బీఆర్ఎస్ తరపున సిద్ధంగా ఉన్నామని, గ్రామంలోని యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూర్వ సోమన్న, చుక్క బడేసాబ్, తుంగ వెంకటన్న, ప్రకాశ్ గౌడ్, కూర్తి రావల్ చేర్వు పుణ్యమూర్తి, పరుశురాం, తప్పెట్ల మోర్స్ మోహన్ గౌడ్, తుమ్మల పల్లె రామక్రిష్ణ, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి : ఎంఈఓ



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలోని వామనపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ గురువారం సందర్శించి పిల్లల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అదేవిధంగా ప్రతి పిల్లవానికి అధార్ నెంబర్ వచ్చేటట్లు చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా జెడ్పీహెచ్ఎస్ ఉపేరు పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని వంట ఏజెన్సీ వారికి సూచించారు.

పార్థివ దేహానికి నివాళి



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరామరాజు తండ్రి పార్థివ దేహానికి గురువారం మక్తల్ నియోజకవర్గం డాక్టర్ వాకిటి శ్రీహరి , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిసీఐటీయూ జిల్లా అధ్యక్షులు బలరాం, సీఐటీ యూ మండల కన్వీనర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ..

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



నవ తెలంగాణ - ఊట్కూర్

సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28 వరకు నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహాసభలు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు జోగు శంకర్, పోలీట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ బివి రాఘవులు , రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ప్రధాన వక్తలు తదిత రులు మహా సభలో పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యకర్తలు కురువ లింగప్ప, కురువ శంకరప్ప, కురువ బాలప్ప,మాల బాలప్ప, పి.నర్సింలు, రాములు, తోట శంకరప్ప, జోగు అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు..

సొంత భవనాలు కరువు..!



- అద్దె భవనాలు.. గ్రామపంచాయతీ భవనలే దిక్కు
- పట్టించుకోని పాలకులు,అధికారులు
- ఇబ్బందుల్లో మహిళా సంఘాల సభ్యులు

నవ తెలంగాణ - ఊట్కూర్

మహిళల అభివృద్ధి తమ ధ్యేయం అని, మహిళలను కోటీశ్వరులు చేయటమే లక్ష్యమని చెప్తున్నా అమలు చేయడంలో మాత్రం ఆమడదూరంలో ఉన్నట్లు తెలుస్తోంది.ఏళ్ల తరబడి ఏర్పడిన గ్రామ సంఘాలకు ఇప్పటివరకు సొంత భవనాలు లేక గ్రామపంచాయతీ భవనలలో లేదా అదేభవనం తీసుకొని సమావేశాలు జరుపుకునే పరిస్థితి నెలకొంది. మండలంలోని గ్రామ సంఘాలకు ఎదురవు తోంది. అద్దె భవనాలకు అద్దె భారంతో కొనసాగుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. గత ,ప్రస్తుత ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పే ప్రభుత్వాలు ఇప్పటివరకు గ్రామ సంఘాలకు సొంత భవనాలు నిర్మాణం చేపట్టాలని ఆలోచనతో ముందుకు రాకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వారు నిర్వహించే సభలు, సమావేశాలకు మహిళలు ఎక్కువ శాతం పాల్గొంటారు. మహిళలు కనిపించని సభలు ఉండవు. మహిళల గ్రామ సంఘంకు సొంత భవనాలు లేకపోవటం కోసమెరుపు. మహిళ సంఘాలకు ప్రతినెల నిర్వహించే సమావేశాలు నిర్వహించుకోవడానికి సొంత భవనాలు లేకపోవటంతో గ్రామాల్లో నెల కొన్న మహిళా సంఘం పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోప ణాలు లేకపోలేదు. గ్రామాలలో జరిగే సమావేశాలకు సీసీ అధికారి ఆధ్వర్యంలో ప్రతి నెలలో రెండు సార్లు మహిళా సంఘం సమావేశాలు జరగాల్సింది ఉండగా నెలలో ఒకసారి మాత్రమే జరుగుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.

మరోపక్క ప్రతినెల జరిగే సమావేశాలకి సీసీలు పాల్గొంటారు సీసీలతో పాటు మండల ఏపీఎం అధికారి పాల్గొని మహిళా సంఘం అభివృద్ధిపై సలహాలు సూచనలు,ఇవ్వాలని మండల ప్రజలు, మహిళలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. మండలానికి మండల సమైక్యకు ఊట్కూర్‌లో సొంత భవనం ఉంది మండ లంలో 23 గ్రామపంచాయతీలకు 34 గ్రామ సంఘాలు ఉన్నాయి. వాటిలో 811 చిన్న సంఘాలు ఉన్నాయి. 9732 మంది మహిళా సభ్యులు ఉన్నారు.

గ్రామ మహిళా సంఘాలకు సొంత భవనాలు కరువు..

మహిళా సంఘాల సభ్యులు ప్రతి నెలలో జరిగే సమావేశాలు ఆయా గ్రామాలలో గ్రామ సంఘం ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించుకుంటారు. సమావేశలకు భవనాలు లేకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేదా అద్దె భవనాల్లో సమావేశాలు కొనసాగే పరిస్థితి మండలంలో నెలకొన్నది. సంవత్సరాల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతుంది. అద్దె భవనాలలో మరుగుదొడ్లు మంచి నీటి తదితర సరైన వసతులు లేక సమావేశాలు పూర్తిస్థాయిలో మహిళా సభ్యులు హాజరు కావడం లేదన్న విమర్శలు లేకపోలేదు. గ్రామాలలో అద్దె భవనంకు అద్దె మహిళా సంఘం సభ్యులు చెల్లించే పరిస్థితి నెలకొన్నది. మరో పక్క గ్రామాలలో ఉన్న చిన్న మహిళా సంఘం సభ్యులు పూర్తిస్థాయిలో ప్రతినెల జరిగే మహిళ సంఘం సమావేశానికి పూర్తిస్థాయిలో మహిళా సభ్యులు హాజరు కాకపోవటం వల్ల ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాల వివరాలను కిందిస్థాయి సభ్యులకు చేరటం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామ మహిళా సంఘాలకు సొంతభవనాలు లేకపోవడంతో ప్రతి నెల నిర్వహించే సంఘం సమావేశం పుస్తకాలకు భద్రత కరువైపుతుంది. దీంతో మహిళా సంఘం నాయకుల ఇంటిదగ్గర సంఘం సమావేశాల పుస్తకాలు ఉంటున్నట్లు సమాచారం. ఇలా ఉంటే మరోపక్క ఎప్పుడైనా ఏదైనా ఆర్థిక అవకతవకలు జరిగినప్పుడు నిర్వహించే తనిఖీల్లో పుస్తకాలు పూర్తిస్థాయిలో లభించకపోవచ్చని విమర్శలు లేకపోలేదు. మహిళా సంఘంకు సొంత భవనాలు ఉంటే భవనంలో భద్రతగా పుస్తకాలు పెట్టుకోవచ్చని మహిళా సంఘాల సభ్యుల అభిప్రాయం. ఐకేపీ అధికారులు మాత్రం మహిళా సంఘాలకు సొంతభవనాల మంజూరు కోసం నివేదికలు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి పంపించడం జరుగుతుందని పేర్కొంటున్నారు.

సమావేశాలు నిల్..

ప్రతి నెల మహిళా సంఘాల సమావేశంలో నిబంధనల ప్రకారం రెండుసార్లు జరగాల్సింది కానీ మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొన్ని గ్రామాలలో నెలలో రెండుసార్లు మహిళా సంఘాల సమావేశాలు జరగటం లేదన్న విమర్శలు లేకపోలేదు. ప్రతి నెలలో జరిగే సమావేశాల్లో ప్రభుత్వం నుంచి లభించే పథకాలు, సంఘంలో లావాదేవీలు, సంఘం అభివృద్ధిపై చర్చించి ప్రణాళిక తయారుచేసి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాల్సింది ఉంటుంది. దీనికి భిన్నంగా కొన్ని గ్రామాలలో ప్రతి నెలలో ఒకసారి మాత్రం సమావేశం జరుగుతున్నట్లు మండల ప్రజలు పేర్కొంటున్నారు. ప్రతి నెల లో రెండుసార్లు సమావేశంలో జరపాలన్న నిబంధనలను సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో నెలలో ఒకసారి మాత్రమే సమావేశం జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనల ప్రకారం ప్రతి నెలలో అన్ని గ్రామ పంచాయతీలలో రెండుసార్లు సమావేశాలు జరిగే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఎంతైనా ఉంది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల పట్ల నిర్లక్ష్య వహించకుండా ప్రతి గ్రామ సంఘానికి సొంతభవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మించాలని మహిళలు, మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్‌సిక్తా పట్నాయక్ సూచించారు. మక్తల్ పట్టణంలోని ఊట్కూర్ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ట్రైనీ కలెక్టర్ గరిమా నరులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్,మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. రోజూ వారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. వసతి గృహం లో ఎంత మంది విద్యార్థినులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్‌ను చెక్ చేశారు. బియ్యం బస్తాలను కొంచెం ఎత్తులో నిల్వ చేయాలన్నారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శుభ్రం చేస్తున్నారని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏ రోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. ఒకరోజు ముందు గానే బియ్యాన్ని శుభ్రం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బియ్యంలో పురుగులేమీ రావడం లేదు కదా అని అడుగగా రావడం లేదని నిర్వహకులు తెలిపారు. అలాగే నిల్వ ఉంచిన కూరగాయలను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత పదో తరగతి విద్యార్థినులతో కలిసి కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు.మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం, స్నాక్స్ అందించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులను అడగడంతో మిషన్ భగీరథ నీటి గురిం చి విద్యార్థినులు ప్రస్తావించడంతో మిషన్ భగీరథ అధికారిని పిలిపించి నీటి సమస్య ఏమైనా ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. నీటిని పరీక్షించాలని భగీరథ ఈ ఈ కి చెప్పాలని తెలిపారు. అనంతరం పదో తరగతి ఏ, బీ సెక్షన్ విద్యార్థినుల స్టడీ అవర్‌ను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. భోజనం బాగుంటుందా లేదా అని, ఎలాంటి ఆటలు ఆడుతారని అడి గారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశ యం ఏమిటని అడిగి తెలుసు కున్నారు. ఏమైనా ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని తహ సీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్, మున్సిపల్ కమిషనర్ భోగిశ్వర్ ను ఆదేశించారు. అనంతరం వసతి గృహంలోనే కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ రాత్రి బస చేశారు.



ఆర్టిజన్స్ కార్మిక ఉద్యోగులను..

మోసం చేస్తున్న ప్రభుత్వం : బీఆర్ఎస్వీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆర్టిజన్స్ కార్మిక ఉద్యోగులు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్. ఇ ఆఫీస్ దగ్గర చెప్పట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం నాలుగోవ రోజు కొనసాగింది. బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 23,000 మంది విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు మరి ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ఆనాడు ఎన్నికల ప్రచారంలో విద్యా అర్హతలను బట్టి తెలంగాణ ట్రాన్స్ కో, జెన్కో, డిస్కములలో పనిచేస్తున్న 20000 వేల మంది ఆర్టిజన్ కార్మికులకు, మీకు రెగ్యులర్ ఉద్యోగులకు ఏవైతే వర్తిస్తాయో అవన్నీ మీకు ఇంప్లిమెంట్ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు ఈ ఆర్టిజన్ కార్మిక ఉద్యోగులకు కూడా ఇంక్రిమెంట్లు, గ్రేడు ప్రమోషన్లు కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మా బీఆర్ఎస్ పార్టీ మీ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చు వరకు మీకు మద్దతుగా ఉంటుంది. మా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. రేవంత్ రెడ్డి ఆనాడు అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ఈరోజు అన్ని వర్గాలను రైతులను నిరుద్యోగులను వివిధ సమస్యల్లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులను నట్టేట ముంచిన నీచ చరిత్ర కాంగ్రెస్ సర్కార్ ది అని అన్నారు. నయవంచన చేయడం అనేది కాంగ్రెస్ డిఎన్ఎ లో నే ఉంది అని అన్నారు. ఇది ఇందిరమ్మ పాలన కాదు నయా వంచన పాలన. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు అతికుర్ రహమాన్, ఓంకార్, మాధవ్ మరియు ఆర్టిజన్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు రాజు,అనంత రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని జాజాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, బోస్ సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్ట వచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ (ఆల్ ఇండియా యూత్ లీగ్) అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించారన్నారు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడని అన్నారు.1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించారన్నారు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాను దేశాలలో పర్యటించాడని, జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పంచారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం మధుసూదన్ రావు, హెచ్. భాను ప్రకాష్, లక్ష్మణ్, నరసింహ, నర్సింలు, మంగళ, శిరీష, రఘు రాం రెడ్డి, మాణిక్యప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శించే ..

నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు

- యువజన కాంగ్రెస్ తాలుకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి



నవతెలంగాణ - ధరూర్

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులకు లేదని యువజన కాంగ్రెస్ గద్వాల తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా..పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకా రం.. రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరో కరంట్ బిల్లులు, రూ.500లకే వంటగ్యాస్, అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని మంత్రులు చెబుతున్న జనాలలో లేనిపోని అపోహలు తీసుకువస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ స్థానాలు గల్లంతవుతాయని భయంతో కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

నేతాజీ ఆశయసాధనకు కృషి చేయాలి : ఎంఈఓ



నవతెలంగాణ - మల్దకల్

నేతాజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈఓ అన్నారు. గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను కొనియాడారు. భారతమాత ముద్దుబిడ్డ అనే కీర్తించడం జరిగిందని, వారి సేవలు భారతదేశానికి స్వతంత్రం రావడానికి కారణమయ్యాన్ని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గూడూరు నాగ రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కృషి మరువలేనిదని, నేటి యువతకు సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిదాయకం అని, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు గూడూరు నాగరాజు(నాగప్ప) , మండల బీజేవైఎం అధ్యక్షులు వీర శేఖర్ గౌడ్ , నరసింహులు, బెల్లం నర్సిములు , తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప



నవతెలంగాణ - గట్టు

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప అన్నారు. గురువారంమండల కేంద్రంలోని కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులకు సంబంధించి అవకతవకలు జరుగు తున్నా యని, గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామసభలలో అధికారులు చర్చిం చిన ప్రకారం కాకుండా రాజకీయ నాయకులు వారి పంతంతో అర్హులను కాదని, అనర్హులకు అందిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పథకా లను అర్హు లైన వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను సరియైన పద్ధతిలో అర్హులను ఎంపిక చేసి పేదలకు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉప కార్యదర్శి ఎం.ఆంజనేయులు, గ్రామ కార్య దర్శి ,సీపీఐ(ఎం) నాయకులు శాంతిరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | జనవరి 24, 2025 | www.navatelangana.com

మహిళల అభ్యున్నతికి కృషి

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర పల్లి సమీపంలో నూతన జిల్లా మహిళా సమైక్య భవనం శంకుస్థాపనకు గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, , కలెక్టర్ బీ.ఎం. సంతోష్ హాజరై జిల్లా మహిళా సమైక్య భవనం నిర్మాణానికి రూ.5 కోట్లతో మంజూరు శంకుస్థాపనకు ఎమ్మెల్యే, కలెక్టర్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, కుటుంబం ఆర్థికంగా ఎదగాలంటే ఆ కుటుంబంలో మహిళలు కూడా పని చేస్తే కుటీర పరిశ్రమలతో ఏర్పాటు చేసుకొని ఉంటే ఆ కుటుంబంకి ఎంతో అండగా ఉంటుందని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యురాలిగా ఉన్నవారికి చిన్న చిన్న కుటీర పరిశ్రమలు కుట్టుమిషన్లు క్యాంటీన్లు, వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇండస్ట్రీ వంటి సంస్థలను ఏర్పాటు చేస్తే సోలార్ , కాటేజీ, వంటి ఇండస్ట్రీలు ఏర్పాటు చేస్తే వాటి వల్ల ఎక్కువగా ఉపాధి కలుగు తుంద న్నారు. మహిళలకు కూడా ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో మహిళలు కూడా అన్ని రంగాలలో రాణిం అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళా సమాఖ్య నూతన భవనంలో అన్ని రకాల హంగులతో మహిళలకు అన్ని విధాలుగా ఉండే విధంగా నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. త్వరగా కాంట్రాక్టర్ ఈ భవనాన్ని పూర్తిచేసి మహిళా సమాఖ్య వారికి అందించాలని సూచించారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, స్థానిక సంస్థల కలెక్టర్ , డీ ఆర్ డీ ఏ నర్సింగ్ రావు, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి , జిల్లా గ్రంథా లయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి చెన్నయ్య, రమేష్ నాయుడు, కౌన్సిలర్ దౌలు, శ్రీను నరహరి గౌడ్, షుకుర్, మాజీ ఎంపీపీలు విజయ్,రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమాలకు మద్దతు తెలుపండి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం))మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించి ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిలబడాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో ఇంటింటికి సీపీఐ(ఎం) పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు, కార్మికుల నుంచి స్వచ్ఛందంగా విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు నిరంతరం ఉద్యమించిన చరిత్ర సీపీఐ(ఎం)దేనని అన్నారు. విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడటంతో పాటు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వ్యతిరేకంగా ప్రజా పంపిణీ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, విలువ ఆధారిత పన్నుకు వ్యతిరేకంగా చిరు వ్యాపారస్తులకు మద్దతుగా నిలబడి పోరాటం చేశామని అన్నారు. శాస్త్రీయ భావజాలాన్ని విస్తరిస్తూనే మతోన్మాద భావా జాలానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేశామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రతి సందర్భంలో హామీల అమలు కోసం ప్రభుత్వాల మెడలు వంచి విజయాలు సాధించామని అన్నారు. సంగారెడ్డిలో జనవరి 25 నుంచి 28 వరకు నాలుగు రోజులపాటు మహాసభలు జరుగుతాయని, 25న నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్నది పూర్తి పోరాట కాలమని భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా మహాసభలకు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మోషు , రంగన్న , రామాంజనేయులు, వెంకటేష్ , నరేష్ , నరసింహ , కళ్యాణ్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గురువారం లబ్ధిదారులకు అందజేశారు. మాణిక్యమ్మకు రూ.60వేలు, రాములుకు రూ. 60వేలు, జయసుధ గానం రూ. 60వేలు, లక్ష్మీదేవికి రూ. 60 వేలు, సామేల్‌కు రూ. 60వేలు, వెంకటరామిరెడ్డికు రూ.60వేలు, గంగ సురేష్ కు రూ.60వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి చెన్నయ్య రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీను , దౌలు, నరహరిగౌడ్, షుకుర్ , నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీని వాస్ రెడ్డి, వెంకట్రా మిరెడ్డి, డి.ఆర్ విజయ్, ఆనంద్ గౌడు, శివారెడ్డి, శ్రీరా ములు , రాఘవేంద్ర రెడ్డి, కురుమన్న చంద్రశేఖర్, తుమ్మల నర్సింహులు నాగేంద్ర యాదవ్, సీతారాముల, పాపి రెడ్డి, అంజి సాగర్, రాజు సాగర్, పవన్, కృష్ణ రెడ్డి, మొహియుద్దీన్ , వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


గ్రామ సభలను పర్యవేక్షించిన ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం గద్వాల్ మండలం వీరాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఎస్పీ టీ. శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన సంక్షేమ పథకాల అర్హత జాబిత, తదితర వివరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు కృషి చెయ్యడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి విజ్ఞప్తిలు /అభ్యంతరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ, గ్రామ పంచా యతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు . అనంతరం పోలీస్ బందోబస్తును పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగ కుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్, వ్యవసాయ, రెవెన్యూ అధికా రులు, పంచాయతీ కార్యదర్శి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ - మల్దకల్

చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఉలిగేపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పీ. నర్సిములు తండ్రి గద్వాల అనుమంతు చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

30న గుర్తింపు లేని వాహనాల వేలం : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ తనఖిలలో పట్టుబడి ఎవరు గుర్తించ లేని (స్క్రాబ్) వాహనాలకు ఈ నెల 30 తేదిన బహిరంగవేలం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి టి. శ్రీనివాస రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆబాండెడ్ వాహనాలుగా ఉన్న 73 (స్క్రాబ్) వాహనాలకు ఈ నెల 30న ఉదయం 11 గంటలకు గద్వాల పీజేపీ క్యాంప్ లోని పోలీస్ సాయుధ దళ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వాహనాలను బాదితులు గుర్తించి తీసుకెళ్లేందుకు ఇచ్చిన గడువు ముగిసినందున ఈ నెల 30న (గురువారం) బహిరంగా వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో గల 73 ద్వి చక్ర (స్క్రాబ్) వాహనాలను జిల్లా కేంద్రం లోని పోలీస్ సాయుధ దళ కార్యాలయం ఆవరణంలో ఉంచడం జరిగిందని, వేలంలో పాల్గొనదల్చిన వారు ముందు రోజు అనగా 29.01.2025న వేలం వేసే వాహనాలను చూసుకునేందుకు వెసులుబాటు కల్పించడం జరిగిందని, బహిరంగా వేలంలో పాల్గొనదల్చిన వారు రూ.200ల ఎంట్రీ ఫీజు చెల్లించి ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించి బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు. మిగితా వివరాలకు సాయుద దళ డీఎస్పీ నరేందర్ రావుని సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. వివరాలకు 87126 70280 లేదా 87126 70281 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

బంగ్లాలో బందీ అయిన 'కమలం'

• ఒంటెద్దు పోకడలతో సీనియర్లు గుర్రు



నవతెలంగాణ - మహబూబ్ నగర్ డెస్క్

జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణలు జరగకుండానే 13 మండలాలు నాలుగు మున్సిపాలిటీలలో పోలింగ్ బూత్ అధ్యక్షులు అభిప్రాయాలు తీసుకోకుండానే జిల్లా అధ్యక్షుడు ఒక నాయకురాలు అనుకున్న వారే కావాలి. పార్టీ నిబంధన ప్రకారం కాకుండా గద్వాల నిబంధన ప్రకారం పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందని పార్టీ వర్గాలు బహిరంగంగా చర్చించుకుంటున్నాయి. బీజేపీలో బూత్ అధ్యక్షులు ఎన్నికల తర్వాత యాక్టివ్ మెంబర్స్ చేసి ఒక మండలానికి కనీసం 50 యాక్టివ్ మెంబర్షిప్ చేసిన తర్వాత మండల అధ్యక్షులను, పట్టణ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉన్నది. కానీ ఈ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా యాక్టివ్ మెంబర్షిప్ ఇవ్వడం జరిగింది. మండల, పట్టణ అధ్యక్షుల ఎన్నికలలో ఆ మండల,పట్టణంలోని సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు అభిప్రాయంతో ఎన్నుకోవాల్సి ఉండగా జిల్లా అధ్యక్షుని కనుసన్నల్లో తనకు అనుకూలమైన వారిని నియమించినట్లు తెలుస్తోంది. జిల్లా అధ్యక్షులు ఎన్నిక అభిప్రాయ సేకరణ జిల్లాలో ఉన్న సీనియర్ నాయకులను కానీ జిల్లా బాధ్యత ఉన్న వారి అభిప్రాయం తీసుకోకుండా కేవలం కొందరి పేర్లను మాత్రమే రాష్ట్ర పార్టీకి పంపించే విధంగా వచ్చిన ఎన్నికల ఇన్‌చార్జిలను ప్రభావితం చేశారు. జిల్లా అధ్యక్షుడు ఎన్నికల అభిప్రాయ సేకరణ పార్టీ ఆఫీసులో కాకుండా ఒక నాయకురాలు ఇంట్లో చేయడం చాలా విడూరంగా ఉందని పార్టీ సానుభూతిపరులు వాపోతున్నారు. ముఖ్య నాయకురాలు కూతురు అధ్యక్ష పదవి ఆశిస్తున్నందుకు మిగతా చాలామంది కూడా కనీసం నామినేషన్ వేయడానికి కూడా అవకాశం లేకుండా వారి ఇంట్లోనే అభిప్రాయ సేకరణ జరిగిందని చర్చించుకుంటున్నారు. 32 జిల్లాలలో బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్నికలు జరగగా ఒక గద్వాల జిల్లాలో మాత్రమే అధ్యక్షులు కావాలనుకున్న వారింట్లో అభిప్రాయ సేకరణ చేయడం శోచనీయమని పార్టీ శ్రేణులు వాపోతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఒక నాయకురాలు ఇంట్లో కార్యాలయం నడుపుతూ సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఒంటెద్దు పోకడలతో పార్టీని నడుపుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. జిల్లాలో పార్టీకి ఎవరూ లేనప్పుడు పార్టీ జెండా పట్టి రెండు నియోజకవర్గాల్లో పనిచేసిన సీనియర్ నాయకులను నిర్లక్ష్యం చేయడమే కాక సమావేశాలకు పిలిచి వారికి సముచితస్థానం ఇవ్వకపోగా వారి మనసును గాయపరిచే విధంగా వ్యవహరించడంతో 2019కి పూర్వం పనిచేసిన ఏ కార్యకర్త పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని సీనియర్లు పేర్కొంటున్నారు. రాష్ట్రంలోనే బలమైన నాయకురాలుగా ఉండి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం ఓట్లు రాబట్ట లేకపోగా ఆమె నియోజకవర్గంలో డిపాజిట్ కూడా సాధించలేక తన సొంత పోలింగ్ బూత్‌లలో కనీసం అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ కూడా చూపించని నాయకురాలు ఈరోజు పార్టీని జిల్లాలో ఎదగకుండా కొత్తవారిని ప్రోత్సహించకుండా తనకు సానుకూలంగా ఉన్నవారిని మాత్రమే ప్రోత్సహిస్తున్నారని చర్చించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నుంచి వచ్చిన నిధులను జిల్లా అధ్యక్షులు అయిన వ్యక్తి అల్లంపూర్ నియోజకవర్గంలో వచ్చిన నిధులను మొత్తం తన దగ్గర పెట్టుకోవడంతో ఆ నియోజకవర్గంలోని ఒక జిల్లా ఉపాధ్యక్షుడు పార్టీ రాష్ట్ర కార్యాలయంకు వెళ్లి ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ కు ఫిర్యాదు చేయగా అప్పుడు బూత్ ఏజెంట్లను పెట్టడానికి మిగతా ఖర్చులకు కార్యకర్తలకు డబ్బులు ఇ చ్చినట్లు సమాచారం. జిల్లా పార్టీ కార్యాలయ నిర్వహణకు పార్టీ నడపడం కోసం పార్టీ పూర్తిస్థాయిలో సహకరిస్తున్నప్పటికీ ఈ జిల్లాలో మాత్రం పార్టీ కార్యాలయం లేకుండా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆ పార్టీ శ్రేణులు చర్చించుకోవడం కొసమెరుపు. పార్టీకి సిద్ధాంతంతో కూడిన కార్యకర్తలను తయారు చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అందరూ అనుకుంటూ ఉంటారు కానీ జిల్లాలో మాత్రం తనకు బానిసలుగా ఉండే వాళ్లను మాత్రమే పార్టీ పదవులు కట్టబెడుతున్నారని చర్చ నడుస్తోంది. గద్వాల నియోజకవర్గంలోని ఒక సీనియర్ నాయకుడికి గత ఐదు సంవత్సరాలుగా పార్టీ బాధ్యత కనీసం కేంద్రం నామినేటెడ్ పోస్ట్ కూడా ఇవ్వకుండా ఆ నాయకుడిని పూర్తిగా విస్మరించడం జరిగింది. అల్లంపూర్ నియోజకవర్గం లోని కొందరి జిల్లా నాయకులను రాబోవు రోజులో తనకు అడ్డు ఉండకూడదని ఆ జిల్లా నాయకులను పార్టీకి దూరంగా పెట్టడం వారికి కీలకమైన బాధ్యత ఉన్న కూడా వారి అభిప్రాయం తీసుకోకుండా కార్యక్రమాలలో పాల్గొనకుండా చేసి పార్టీకి దూరం చేశారని పార్టీ శ్రేణులు అనుకుంటున్నాయి. జిల్లా పార్టీ కార్యాలయం లేకుండా పార్టీ నడుపుతున్న జిల్లా పార్టీ అధ్యక్షుని కొంతమంది నాయకులు ప్రశ్నిస్తే జిల్లాలోని ఒక నాయకురాలు పేరు చెప్పి ఆ నాయకులను బ్లాక్ మెయిల్ చేస్తూ వారిని పార్టీకి దూరం చేస్తున్నారని సమాచారం .జిల్లా అధ్యక్షుడు బీజేపీ పార్టీలోకి రావడానికి కీలకపాత్ర పోషించిన ఆ నాయకుడిని కూడా రాబోవు రోజుల్లో తనకు అడ్డు వస్తాయని పట్టణంలో తను తప్పా మరొక నాయకుడు కీలకంగా ఉండకూడదని ఆ నాయకుని పై కొంతమంది తన అనుచరులతో దాడి చేయించాలని పార్టీకి దూరంగా చేయాలని శత విధాలుగా ప్రయత్నం చేశారని విశ్వాసనీయ సమాచారం. గద్వాల నియోజకవర్గంలోని సీనియర్ నాయకులను విస్మరించి ఒక మాజీ మున్సిపల్ చైర్మన్‌కు అయిజ మండల అధ్యక్షుడుకి కనీసం యాక్టర్ మెంబర్షిప్ కూడా ఇవ్వని జిల్లా ఏదైనా ఉంది అంటే అది జోగులాంబ గద్వాల జిల్లా అనే పరిస్థితి వచ్చింది. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లాల్లో కోర్ కమిటీ సమావేశాలు నిర్వహించకుండా పార్టీ నడుస్తుందని అంతే అది ఒక జోగులాంబ గద్వాల జిల్లాలో మాత్రమేనని సీనియర్ నాయకులు వాపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అల్లంపూర్ నియోజకవర్గం కన్వీనర్ తిరగడం కోసం వచ్చిన పార్టీ నిధులను జిల్లా అధ్యక్షుడు తన సొంతంగా వాడుకున్నాడని అప్పట్లో సోషల్ మీడియాలో ఒక వాయిస్ మెసేజ్ ద్వారా చక్కర్లో పట్టిన జిల్లా అధ్యక్షుడిని ఏమాత్రం ప్రశ్నించకుండా ఈరోజు అలికి వరకు కొనసాగిస్తున్నారని అంటే పార్టీలో సిద్ధాంతం కన్నా వ్యక్తి పూజకే ప్రాథమికత పెరిగిందని చర్చిం చుకుంటున్నారు. ఒంటెద్దు పోకడలతో ఐదు సంవత్సరాలలో పార్టీని భ్రష్ట పట్టించిన ఆ నాయకుడిని మరొకసారి జిల్లా అధ్యక్షులు చేయాలని ఒకవేళ లేకపోతే తన కుటుంబ సభ్యులు పార్టీకి అధ్యక్షుడిని చేసుకోవాలని ఆ నాయకురాలు ప్రయత్నిస్తుందని, ఇలా వ్యవహరిస్తూ పోతే రాజకీయాల్లో కొత్త తరం నాయకులు ఎలా వస్తారని ఒకే కుటుంబానికి సంబంధించిన వ్యక్తులు మాత్రమే రాజకీయాలు చేయాలా అని జిల్లాలోని చాలా మంది చర్చించుకుంటున్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ - గట్టు

పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆరగిద్ద గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై నిర్వహించిన గ్రామసభకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. త్వరలోనే ఆరగిద్ద నూతన సబ్‌స్టేషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. నన్ను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించి మరొకసారి అవకాశం కల్పించినందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం... ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికే ఫ్రీ బస్సు , రూ.500ల సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ కరెంటు, రుణమాఫీ వంటి పథకాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు సంబంధించి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇందులో గతంలో గ్రామసభలో నమోదు చేసుకోలేనివారు ఎవరైనా ఉంటే మరొక అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు . గ్రామ సభలో ఎవరికైనా రాలేని వారుంటే మండల కార్యాలయంలో ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అంది ంచే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించే విధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేస్తారన్నారు.ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇల్లు లేని వారికి, వికలాంగులకు, ఒంటరి మహిళలకు , ట్రాంజెండర్, ప్రాధాన్యత కల్పిస్తారన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ పథకంకు నిరుపేదలై ఎలాంటి భూమిలేని వారికి 20 రోజులు పాటు ఉపాధి హామీ ఉన్నవారికి ఎంపిక చేస్తార న్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు కూడా జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డులో పేర్లను నమోదు చేసుకోవడానికి కూడా అవకాశం ఉందని, కొత్తగా వివాహం చేసుకున్న వారికి కూడా రేషన్ కార్డును అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏదైనా చిన్న చిన్న పొరపాటు జరిగి రేషన్ కార్డు రానివారు మరొకసారి ఈ ప్రజా పాలనలో గ్రామ సభలో నమోదు చేసుకుంటే వారికి కూడా త్వరగా రేషన్‌కార్డు వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు, డీఎస్పీ మొగులయ్య ఎంపీడీవో, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడు , మాజీ ఎంపీపీ విజయ్, , జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రామకృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు ఆనంద్ గౌడు, రామాంజనేయులు, ఆలీ, సురేష్, కృష్ణ, రామకృష్ణ నాయుడు, సంతోష్, మధుసూదన్ రెడ్డి, గోవిందు, నర్సింహులు ,నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి





నవ తెలంగాణ - మల్దకల్/ అలంపూర్

సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు, రేపల్లె దేవదాస్‌లు పిలుపునిచ్చారు. గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో, అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు, సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ (ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని తెలిపారు. 25న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ బహిరంగ సభలో జిల్లాలో ఉన్న కార్మికులు, కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 26, 27, 28 తేదీలలో మూడు రోజులపాటు ప్రతినిధుల సభ జరుగుతుందని, గడిచిన మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో జరిగిన పోరాటాలు, ఆందోళన కార్యక్రమాలను సమీక్షించి, భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవి రాఘవులు హాజరవుతున్నట్లు తెలిపారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో సీపీఐ(ఎం) మల్దకల్ మండల కార్యదర్శి గంగన్న , తిమ్మప్ప, పాంటన సామెల్ , ఆంజనేయులు, సవారీ జనర్దన్, దేవదాస్ , నర్సిములు , అలంపూర్ టౌన్ కార్యదర్శి వెంకటస్వామి, మండల కమిటీ సభ్యులు నరసింహ, నాయకులు అయ్యప్ప, నాగరాజు, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు



జోగులాంబ గద్వాల :

పెద్ద ధన్వాడలో చేపట్టబోయే ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూర్, మాన్‌దొడ్డి, నౌరోజీ క్యాంప్, చిన్న తాండ్ర పాడు, పచ్చర్ల, రాజోలి, తుమ్మిళ్ల, పెద్ద తాండ్రపాడు, కేశవరం వివిధ గ్రామాల రైతులు, నాయకులు, యువకులు పెద్దమొత్తంలో హాజరై గురువారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన మా జీవనాధారం అయిన పచ్చని పొలాలను, 15 గ్రామాల ప్రజల ఆరోగ్యాలను ఫణంగా పెట్టి వ్యక్తుల ప్రయో జనాల కోసం ఈ ఇథనాల్ కంపెనీని మొదలుపెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఇథనాల్ కంపెనీ ఇక్కడ మొదలుపెట్టకుండా పెద్ద మొత్తంలో ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం మా రైతుల అభిప్రాయాలను తీసుకొని కంపెనీ రద్దు చేయాలని దీక్షలో పాల్గొన్న రైతులు, గ్రామ యువకులు, ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా రాజోలి మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు మూగెన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ నాయకులు దస్తగిరి, మాన్ దొడ్డి బాబూరావు, సర్పంచ్ సవారీ, విష్ణు రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు తెలంగాణ ప్రజా ఫ్రంట్ కిష్టన్న, వినోద్, ఎంఆర్‌పీఎస్ భాస్కర్ , వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఇథనాల్ కంపెనీ రద్దు అయ్యేంతవరకు మేము మీతో కలిసి పోరాటం చేస్తామన్నారు.

విత్తన పత్తి రైతుల దోపిడీని అరికట్టాలి

• నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో అత్యధికంగా విత్తనపత్తిని సాగు చేస్తున్న రైతులపై కంపెనీలు, ఆర్గనైజర్లు రోజుకో రకంగా దోపిడీకి గురి చేస్తున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. గురువారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సీడ్ పత్తి రైతులపై జరుగుతున్న అన్యా యాలను అరికట్టడానికి అనేక పోరాటాలు చేస్తున్న ప్పటికీ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికిని దోపిడీ చేసే మార్గాలు మారుస్తున్నారు తప్పా దోపిడీ ఆపడం లేదని అన్నారు. గత ఏడు సంవత్సరాల నుంచి ఆయా కంపెనీలు ఫెయిల్ అయిన విత్తనా లను ఇప్పటిదాకా రైతులకు ఇవ్వకుండా ఏమి చేసి నట్లు అని, ఆ ఫెయిల్ అయిన విత్తనాలను కంపె నీలు అమ్ముకున్నాయా? లేక ఆర్గనైజర్లు అమ్ముకున్నారా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరంలో ఆయా కంపెనీలు ఫెయిల్ అయిన జాబితాను వ్యవసాయ శాఖకు ఇచ్చినప్పటికి ఆ జాబితాలో ఫెయిల్ అయినట్లు లేదని తెలిసిన రైతులు తమ దగ్గరకు వచ్చి ఆవేదన వెలిపుచ్చుతుంటే మేము అడిగితే 20 రోజుల వ్యవధిలో ఇంకో జాబితాను పంపి ఫెయిల్ అయి నట్లు చూపుతున్నారని అన్నారు. 20 రోజుల వ్యవధి లో పాసైన విత్తనాలు ఏ రకంగా ఫెయిల్ అయ్యా యని ప్రశ్నించారు. ఈ సంవత్సరం కొన్ని కంపెనీలు రైతులు తీసుకొచ్చిన విత్తనపత్తిని తీసుకోకుండగా శాంపిల్ తీయడం లేదని , ఇక్కడనే ఫెయిల్ అయ్యా యని చెబుతున్నారని, మరి మీరు తీసుకెళ్లిన విత్తన పత్తి పాసైనట్లేనా? అని ప్రశ్నిం చారు. ఈ విషయమై కలెక్టర్ త్వరలో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు జరుగుతున్న దోపిడీని ఆపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై త్వరలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతులతో జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నామని, మోసపోయిన ప్రతి రైతు రావాలని కోరారు. ఈ సమావేశంలో కార్యాచరణ ప్రకటిస్తామని అలాగే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్ బుచ్చి బాబుతో పాటు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు నాయుడు, నాయకులు రంగస్వామి, భూపతి నాయుడు, గోపాల్, రైతు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ చిన్నారులకు నిర్వహించే ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోండి

- డీఈఓ రమేష్ కుమార్





నవతెలంగాణ-బిజినేపల్లి

మండల విద్యా వనరుల కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు గురువారం నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు విద్యార్థులకు క్రమం తప్పని ఫిజియోథెరపీ దివ్యాంగులకు వరమని, శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు వైద్యుల సలహాలను పాటించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 172మంది దివ్యాంగ అభ్యర్థులకు వారం వారం క్రమం తప్పకుండా ఫిజియోథెరపీని నిర్వహించి విద్యార్థులకు మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. ప్రత్యేక అవసరాల విద్యార్థులకు భవిత కేంద్రాల ద్వారా అందించే కృత్యాల ద్వారా మెళకువలను అందించాలని సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో సిబ్బంది హాజ రు పట్టికను పరిశీలించారు. అంతకుముందు బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.రానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నతం చేయాలని సబ్జెక్టు ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రఘునందన్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముదిరాజ్ జాతి చైతన్యంతోని బీసీఏ సాధన సాధ్యం

- ఉస్మానియా పీహెచ్డీ స్కాలర్ శివ ముదిరాజ్



నవతెలంగాణ-అచ్చంపేట

ముదిరాజ్ జాతి చైతన్యంతోనే బీసీ-ఏ సాధించగలుగుతామని ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ శివ ముదిరాజ్ అన్నారు. ముదిరాజులను బీసీ-డీ గ్రూప్ నుంచి ఏ గ్రూపులో చేర్చాలని డిమాండ్ చేస్తూ ముదిరాజ్ హక్కుల సాధన కోసం రాజకీయ పార్టీల కతీతంగా చేస్తున్న బస్సు యాత్ర గురువారం అచ్చంపేటకు చేరింది. యాత్రకు ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు వెంకటయ్య, రేనయ్య, నిరంజన్, ముదిరాజ్ సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి పదిర బాలరాజులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ముదిరాజ్ సంఘం నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని, దామాషా పద్ధతిలో ఎవరి వాటా వారికి కేటాయించాలన్నారు. రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజులలో చైతన్యం లేకపోవడం వల్లే రాజకీయ పార్టీలు వారిని కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారు. హక్కుల సాధన కోసం కలిసికట్టుగా ఉద్యమిస్తేనే తమ జాతి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. నర్సరీలలో విత్తనాలు నాటాలి. పార్టీలకతీతంగా అందరూ ఏకమై సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ వైస్ చైర్మన్ వెంకటయ్య, నేతలు శ్రీశైలం, శ్రీనివాసులు, సైదులు, కృష్ణయ్య అశోక్, శివ, బాల్ నారి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నయీం కుమారుడు రఫీ యొక్క వివాహ వేడుకలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, జగదీశ్వర రావు, మిద్దె నాగేష్, శరత్, రామకృష్ణ, రామ్‌లక్ష్మణ్, కృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు

30వేల కూలీల కుటుంబాలకు కోత విధించడం తగదు

- బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్



నవతెలంగాణ-తాడూర్

30వేల కూలీల కుటుంబాలకు కోత విధించడం తగదని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌ఛార్జీ గడ్డం విజయ్ అన్నారు. తాడూరు మండల కేంద్రంలో వ్యవసాయ కూలీల సమావేశంలో గురువారం బీఎంపీ పార్లమెంట్ గడ్డం విజయ్ కూలీలకు జరుగుతున్న అన్యాయాన్ని గూర్చి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని 441 గ్రామ పంచాయతీలకు గాను యాక్టివ్‌గా ఉన్న 85వేల జాబ్ కార్డుల నుంచి 1.28 లక్షల కుటుంబాలు ఉపాధి పనులు చేస్తున్నారని, ఇందులో అంటే 85 వేల జాబ్ కార్డుల నుంచి కేవలం 14 వేల కుటుంబాలను మాత్రమే ఎంపిక చేయడం జరిగిందని, మిగితా 61 వేల కుటుంబాలలో నుంచి కనీసం ఒకరోజు నుంచి 19 రోజుల వరకు పని చేసి ఎలాంటి భూమి లేని కుటుంబాలు ఎన్నో లెక్కించి వారందరినీ గుర్తించి 12 వేలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఒక ఎకరం లోపు ఉన్న భూమి ఉండి 20 రోజుల పైన పని చేసిన కుటుంబాలను వ్యవసాయ కూలీగా గుర్తించి 12 వేలు ఇవ్వాలన్నారు. ఉపాధి పని చేయకుండా నిత్య వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్న భూమి లేని వ్యవసాయ కూలీలుగా గుర్తించి వారందరికీ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 85 వేల నుంచి 14 వేల మంది మాత్రమే ఇచ్చి మిగతా దాదాపు 30 వేల అర్హులకు కోతలు విధించడం జరుగుతుందన్నారు. అందుకే బీఎంపీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ద్వారా రాష్ట్రంలోని 40 లక్షల మందికి జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేస్తామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీల సంఘం నాయకులు ఎర్రోల ఈరయ్య, కడారి చిన్న, మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ శేఖర్, వడ్డెమాన్ బంగారయ్య, మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పశువులను ఆరోగ్యంగా ఉంచుదాం : డాక్టర్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-తాడూర్



పశువులను ఆరోగ్యంగా ఉంచుదామని డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని పర్వతాయపల్లె గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మహబూబ్నగర్ వారి ఆధ్వర్యం లో పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ నివారణ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదకు రాకపోవడం చూడి నిల్వకపోవడం వంటి వ్యాధులకు ముందుగా గుర్తించి చికిత్సలు కిస్తాలు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా చికిత్స నిర్వహించారు. దూడలకు నట్టల మందు నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. అలాగే రమేష్, జానయ్య, మల్లేష్, గోపాల మిత్రులు పర్వతాలు, జగత్ రెడ్డి, ఆనంద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం ..జన్మభూమి కోసం..

సామాజిక న్యాయం కోసం

- కల్వకుర్తి అభివృద్ధి కోసం పనిచేస్తా
- స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి
- ఉపాధి కల్పించి యువతను ప్రయోజకులుగా చేయడమే లక్ష్యం
- ప్రజల కోసం ప్రజల కోరకు ప్రజల యొక్క
- సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో యువతకు ఉపాధి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఒక ప్రాంతాన్ని గాని ఒక మనిషిని గాని ఒక దేశాన్ని గాని నాది అని సంభోదించడంలో ఆయన చిత్తశుద్ధి మనకు తెలుస్తోంది. కల్వకుర్తి నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఏమి జరిగింది ఇక ఏమి జరగాలి. ప్రజలు ఏ సమస్యతో బాధ పడుతున్నారు. వారికి ఈదేశ పౌరుడిగా మనం ఏమి చేయవచ్చని నిరంతరం తపిస్తారు. విద్యార్థి దశ నుంచి ఎదిగిన తర్వాత యువత ఉపాధి కోసం అన్వేషన చేస్తారు. మనిషి దశ ఇక్కడే సందిగ్ధంలో పడుతుంది. ఈ దిశలో బరోసాయ ఇచ్చే ఉపాధి కరువయితే యువత సమాజానికి బరువవుతారు. ఇటు సమాజానికి అటు కుటుంబానికి బరువు కాకూడదనే కోణంలోనే సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇప్పటి వరకు అనేక కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. పది నుంచి మొదలుకొని పీజీ వరకు చదివితే అది ఉపాధి ఇవ్వడం లేదు. ఉపాధి నిచ్చే నైపుణ్యత వారిలో నేర్పలేదు. అందుకో ఆయన ఉపాధికి వెళ్లే వారికి ఉద్యోగంలో చేరేవారికి అనేక నైపుణ్యం ఇచ్చే శిక్షణాతరగతులు ఇప్పించారు. నైపుణ్యం లేనిదే ఉపాధిలో పోటీ పడలేరని ఆయన ముందు నైపుణ్యం కోసం శిక్షణ ఇచ్చే పనిపెట్టుకొని పోలీసుతో పాటు అనేక పరిశ్రమలకు అవసరం అయ్యే కార్మికులకు సైతం శిక్షణ ఇప్పించారు. ఇప్పటికే శిక్షణ పొందిన వారు అనేక రంగాలలో ఉద్యోగాలు పొందారు. టాస్క్ సీఓఓగా ఉంటూ ఉద్యోగాలకు పోయే వారికి శిక్షణ ఇపించే అవకాశం రావడం సంతోషకరం. కల్వకుర్తి ప్రాంతంలో మరికొద్ది రోజుల్లో స్కిల్‌ఫ్యాక్టరీ పెట్టాలని యోచించడం ఆహ్వానించ దగ్గ పరిణామం.

ముఖంగా ఫ్యాక్టరీ ఏర్పాటు ద్వారా నైపుణ్యమైన యువతను తీర్చిదిద్ది వారికి ఇష్టమైన రంగంలోకి పంపే ప్రయత్నం చేస్తున్నారు. కల్వకుర్తిలో స్కిల్ ఫ్యాక్టరి ఒక ప్రయోగాత్మకంగా ఉంటుంది. రంగం ఏదైనా యువతకు శిక్షన ఇవ్వడమే స్కిల్ ఫ్యాక్టరీ లక్ష్యం. ఐఐటి, ఎంసీఏ, పీజీ వంటి ఉన్నత చదువులు చదవి ఉపాది లేని వారిని చేరదీసి ఫ్యాక్టరీలో ఓ మంచి నైపుణ్యం కల్గిన వ్యక్తిగా తీర్చిదిద్దే పనికి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు.

రేవంత్‌రెడ్డి చొరవతో పెట్టుబడుల వరద..

ఎనుముల రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత రెండుసార్లు విదేశ పర్యటనలు చేశారు. అక్కడ ఆయన ప్రధాన ఎజెండా పరిశ్రమలను తీసుక రావడమే.

గతంలో అమెరికావెల్లి అనేక పెట్టుబడులు ఆకర్శించిన సీఎం ఇప్పుడు దావోస్ వెల్లారు అక్కడ తెలంగాణ ప్రపంచంతో పోటీ పడేవిదంగా అభివృద్ధి చేస్తామని అంటున్నారు. యువ నాయకులు రేవంత్ సీఎం కావడం తెలంగాణ యువత పట్ల ఆకర్శనీయమైన పెట్టుబడులు రాబట్టడం పట్ల తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలోనే కల్వకుర్తిలో మకాం..

యువతలో నైపుణ్యతను వెలికి తీసే పనితో పాటు ఆయన సొంత ఇంటి నిర్మాణంపై దృష్టి పెట్టారు. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి త్వరలోనే కల్వకుర్తిలో సొంత ఇంటి నిర్మాణం చేసుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. స్థలం సేకరణ వెంటనే ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అయితే ఆయన స్వస్థలం మహమ్మదాబాద్‌లో హన్మాన్ దేవాలయం పూర్తి కాగానే కల్వకుర్తిలో ఇంటి నిర్మాణం చేపడతానని చెప్పడం గమనర్హం.

స్థానిక సమరానికి సన్నద్ధం..

ఒక వైపు యువత కోసం స్కిల్ ఫ్యాక్టరీతో పాటు నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూనే మరో వైపు స్థానిక ఎన్నికలపై దృష్టి సారించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గ్రామాలలో పట్టు సాదించడానికి కృషి చేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చినా అమలు చేస్తాం. ఐక్యతా ఫౌండేషన్ కార్యకర్తలు, నాయకులు సైతం బరిలో ఉంటారు. అందుకే ఇటు కాంగ్రెస్, అటు ఐక్యతా ఫౌండేషన్ సమన్వయంతో బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయని ఐక్యతా ఫౌండేషన్ కో-ఆర్డినేటర్లు చెబుతున్నారు.

> ప్రజల కోసం ప్రజల కొరకు ప్రజల యొక్క అవసరాల కోసం పనిచేయడమే జీవిత లక్ష్యంగా బావించాను. అందుకే వలసల జిల్లా పాలమూరులో ఉపాధి లక్ష్యంగా ముందుకెళ్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి యువత కోసం దావోస్ కేంద్రంగా పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను ఆకర్శిస్తున్నారు. సుమారు 45 వేల కోట్లతో ఇక్కడ పరిశ్రమలను పెట్టుబోతున్నారు. దీంతో రాష్ట్రంతో పాటు మన నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి నిధుల వరదల పారడం తథ్యం. అందుకు నావంతు ఉపాధి కల్పనకు కృషి చేస్తానంటూ టాస్క్ సీఓఓ ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కల్వకుర్తి నియోజవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు.

విద్యార్థుల ఉన్నతికి చేయుతనిస్తాం

- పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి కార్యదర్శి మోహన్ బాబు
- విద్యార్థులకు చెక్కుల పంపిణీ




నవతెలంగాణ-బిజినేపల్లి

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి ఎల్లప్పుడూ చేయూతనిస్తుందని పాలెం పూర్వ విద్యార్థుల సేవా సమితి కార్యదర్శి మోహన్ బాబు అన్నారు.బిజినపల్లి మండలంలోని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో గురువారం పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గత విద్యా సంవత్సరం వివిధ కోర్సులలో ఉత్తమ కనబరిచిన విద్యార్థులకు, ఎంట్రెన్స్ పోటీ పరీక్షల్లో సెంట్రల్ యూనివర్సిటీలో స్థానం సంపాదించుకున్న విద్యార్థులకు చెక్కులను అందజేసి అభినందించడం జరిగింది. అంతకుముందు విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, పరుగుపందెం, చెస్, క్రికెట్ పోటీలతో పాటు వ్యాసరచనం, పద్యపఠనం, వచన పఠనం పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి కార్యదర్శి మోహన్ బాబు మాట్లాడుతూ నేడు వేగంగా పరుగెడుతున్న పోటీ ప్రపంచంలో పాలెం విద్యార్థులు ముందుండాలని అభిలషించారు. గత 60 సంవత్సరాలుగా కళాశాల విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని, ఇకముందు కూడా ఈ పద్ధతిని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినచో ఉన్నత ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మశివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రవి కుమార్, రమేష్, మనోజ్ కుమార్, యాదగిరి, మహేశ్వర్, ప్రకాష్, ప్రవళిత, రమ్య పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- వెల్దండ



మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామపంచాయతీ గొల్లోనిపల్లి గ్రామంలో గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అంగన్వాడీ కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం అంగన్వాడీలను ప్రోత్సహిస్తుందన్నారు. చిన్నారులకు ప్రధానంగా పౌష్టికాహారం అందించడమే ఉద్దేశంగా ప్రీస్కూల్స్‌ను మరింత బలోపేతం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ల మనీలా సంజీవ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తలసాని వెంకటరెడ్డి, సామేలు, ఫుల్ సింగ్ నాయక్, దేశనాయక్, అంగన్వాడి టీచర్ దుల్ల శివలీల పాల్గొన్నారు.

మరణం లేని మహానీయుడు నేతాజీ

- మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు

నవతెలంగాణ-ఊరుకొండ

బ్రిటిష్ వారిని గడగడలాడించిన మరణం లేని మహానీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని.. నేతాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, నవ భారతి అసోసియేషన్ అధ్యక్షులు మేకల శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నేతాజీ చౌక్ వద్ద నవభారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్ హెల్త్ గేమ్స్ ఆర్ట్స్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఊరుకొండ వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మండల బీజేపీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పరుశరాములు ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువతీ యువకులు, విద్యార్థులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీ మల్లు రవికి బ్రహ్మోత్సవాల ఆహ్వానం

నవతెలంగాణ-ఊరుకొండ

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి దేవాలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో శనివారం నుంచి నిర్వహిస్తున్న ఊర్కొండ పేట పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పకుండా రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. గురువారం మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, నాగర్‌కర్నూల్ డీసీసీ ఉపాధ్యక్షులు కుడుములు తిరుపతి రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, గుడి మెంబర్ దార బంగారయ్య, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు కంతం విజయుడు, మాజీ సర్పంచ్ కావలి శ్రీను, తిరుమణి రవీందర్ గౌడ్, అల్లాడి నాగేష్, యువజన ఇప్పపహాడ్ గ్రామ అధ్యక్షులు జెట్టి హరికృష్ణ, నాగరాజు, బండి శ్రీకాంత్, రమేష్, మల్లేష్, అభివర్మ, దత్తాత్రేయ శర్మ పాల్గొన్నారు.



లక్ష డప్పుల.. వేల గొంతుకల ప్రదర్శన జయప్రదం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సొట కాశిం మాదిగ



నవతెలంగాణ-బల్మూరు

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న లక్షల డప్పులు వేయ్యి గొంతుకల మహా ప్రదర్శనకు బాల్మూరు మండలంలోని ప్రతి గ్రామం నుంచి మాదిగలు, ఉపకులాలు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సొట కాశిం అన్నారు. ఈరోజు బాల్మూరు మండల కేంద్రంలో మాదిగల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతర ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా జగదీష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మెడిపూరి నర్సింహా, ప్రధాన కార్యదర్శిగా వాడల శంకర్, కార్యదర్శులుగా పర్వతాలు, భీమయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమం ఎంఈఎఫ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, నాయకులు వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ నాగన్న, మాజీ సర్పంచ్ కృష్ణయ్య ఉన్నారు.

తాడూర్ : లక్ష డబ్బులు వేల గొంతుకల ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పరిధిలోని ఆపగల గ్రామంలో సమావేశం నిర్వహించారు ఉద్దేశించి సీనియర్ అయితే లక్ష్మయ్య బాల వెంకటయ్య కొత్తపల్లి శివ ప్రసాద్ మాట్లాడుతూ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీలు మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని వారు అన్నారు. నీ కుల సంఘాలను కూడగట్టుకొని వర్గీకరణ అమలు పరచుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని మండల ప్రజలను కోరారు అనంతరం గ్రామ కమిటీ వేశారు. కార్యక్రమలో సీనియర్ ఎమ్మార్పీఎస్ రమేష్ నాయకులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో మాన్యశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమంలో భాగంగా రాత్రి మంగనూరులో ఈ కార్యక్రమానికి మద్దతుగా మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు శ్రీహరి ఆధ్వర్యంలో గ్రామ ఎంఆర్పిఎస్ కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులు గుడ్ల మహేష్, తిమ్మగళ్ళ శ్రీనివాసులు, బైండ్ల పరుశరాములు అధ్యక్షులుగా లిక్కి వెంకటేష్, ఉపాధ్యక్షులు సి భాస్కర్, గూట మహేష్, అధికార ప్రతినిధి సి.బాలు, సహాయ కార్యదర్శి తిమ్మగళ్ల రాజు, ప్రచార కార్యదర్శి బోట్క మహేష్, కార్యవర్గ సభ్యులు వట్టెం రవి,బోట్కా చెన్నయ్య, బోట్క లక్ష్మణ్, ఎం.శివకుమార్, బోట్క శ్రీశైలం, సి.బాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పీ జిల్లా నాయకులు కరిగళ్ళ దశరథం, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు మంగి విల్సన్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు గూట విజయ్, దళిత నాయకులు చెన్నయ్య, డప్పుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడుపర్తి విజయ్ కాంత్, జిల్లా సలహాదారులు బోనాసి రాజు, ఎమ్మార్పీఎస్ గ్రామ యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందించండి

- అధికారులను ఆదేశించిన కల్వకుర్తి ఎమ్మెల్యే



నవతెలంగాణ-వెల్దండ

గ్రామాలలో అధికారులు పారదర్శకమైన విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని , అనర్హులకు నేను మద్దతు తెలిపిన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వద్దని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారుల ఆదేశించారు. గురువారం వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నిజమైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరేలా ప్రజా పాలన సంక్షేమ పథకాలు అందాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయ భేదం లేకుండా నిజమైన లబ్ధిదారులను అధికారులు గుర్తించి వారికే సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా చూడాలన్నారు. గత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారు సైతం ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎవరు అధైర్య పడుద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి సంక్షేమ పథకం అమలై తీరుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పేదలకు లబ్ధి చేకూర్చేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు చూపిస్తామన్నారు. అలాగే మండల పరిధిలోని కేస్లీ తండా, మర్రిగుంత తండా, రాగాయిపల్లి, అల్లం తోటబాయి తండా, నారాయణపూర్ తండా, పోతేపల్లి లింగారెడ్డిపల్లి గ్రామాలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కాజా నజీమ్ అలీ, తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శంకర్, ఆయా శాఖల అధికారులు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, మోతిలాల్, పర్వత్ రెడ్డి, సింగిల్ పెంట డైరెక్టర్ మొట్ట వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు జంగయ్య యాదవ్ , శ్రీనివాస్ యాదవ్, కొండల్, జంగయ్య, మల్లయ్య, రమేష్ గౌడ్, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

పాల బిల్లుల ఇప్పించాలని..

ప్రభుత్వ విజయ డైరీలో పాలు పోస్తున్న రైతులకు సక్రమంగా పాల బిల్లులు చెల్లించాలని గ్రామానికి చెందిన నాయకులు మల్లేష్ ఎమ్మెల్యేలను కోరారు. అలాగే రాగాయి పల్లి గేటు వద్ద ఆర్టీసీ బస్సులు నిలపడం లేదని బస్సులు ఆపే విధంగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడాలని ఎమ్మెల్యేని కోరగా ఎమ్మెల్యే స్పందిస్తూ డీఎంతో మాట్లాడి స్టేజి వద్ద బస్సు లాగే విధంగా చొరవత్ చూపాలని ఆదేశించారు. అలాగే గ్రామానికి చెందిన యువకులు గ్రామంలో లైబ్రరీ నిర్మించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
ఉమ్మడి మహబూబ్‌నగర్
శుక్రవారం | జనవరి 24.2025 | www.navatelangana.com

మార్కెట్ యార్డులో అన్నిరకాల ధాన్యం కొనుగోలు

- చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ గణేష్
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ధాన్యాల రేటు కర్ణాటక కంటే మన దగ్గరే ఎక్కువ



నవతెలంగాణ -మక్తల్

మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ గణేష్ తెలిపారు. గురువారం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మాట్లాడుతూ స్థానిక మార్కెట్ యార్డులో అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కందుల కొనుగోలు కొనసాగుతుందన్నారు. ధాన్యాల రేటు కర్ణాటక కంటే మన దగ్గరే ఉందని తెలిపారు. మక్తల్ మార్కెట్లో రైతులకు గిట్టుబాటు అయ్యే ధరలను వ్యాపారస్తులు ఇచ్చే విధంగా చూస్తున్నామని అన్నారు.. ఈ లిఅవకాశాన్ని స్థానిక రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ -ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీలలో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకున్నది. స్థానిక ఎస్సై నరేందర్ తొలిప్రేవరాల ప్రకారం.. పి లోకేష్ (నాని)22, తండ్రి లేట్ సాయిలు, ఆత్మకూరు పట్టణంలోని బీసీ కా నెలలో వరసకు అన్న అగు పి రామకృష్ణ కలిసి ఉండేవాడు. రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో వేసుకొని చనిపోయినట్లు, నాని గత కొంతకాలం నుండి కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవాడని, కడుపు నొప్పి భరించలేక మానసిక బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు పెద్దకొత్తపల్లి లో గ్రామసభ

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామసభను శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగ శేషయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మొదలగు పథకాల కోసం గతంలో దరఖాస్తు చేసుకొని వారు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి సదా అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిది లోని 14 వ వార్డులో నర్సింగా రావు పల్లి వార్డు సభకు హాజరైన జిల్లా కలెక్టర్ . బాదావత్ సంతోష్ గురువారం మూడో రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల అమలుకు అర్హులను గుర్తించేందుకు,అనర్హులను ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చూసేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభకు మూడో రోజు జిల్లా కలెక్టర్ పురపాలక సంఘం నర్సింగరావుపల్లి వార్డు వెన్నచర్ల గ్రామ సభకు హాజరయ్యారు. గ్రామసభ లో అధికారులు ప్రాథమికంగా సేకరించిన అర్హుల సమాచారాన్ని చదివి వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దని, ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అంతే కాకుండా గ్రామ, వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల



ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టరు తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కలెక్టరు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో భన్సీలాల్, నోడల్ ఆఫీసర్ యాదగిరి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసమూర్తి, మున్సిపల్ చైర్మన్ రమ్య, తహశీల్దార్ ఎంపిడిఓ, ప్రజా ప్రతినిధులు , గ్రామస్తులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల ఫారం నిర్మాణ పనులు నిలిపివేయాలి



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని గుడిగానిపల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్న కోళ్ల ఫారం నిర్మాణం పనులను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తహసిల్దార్ రామ్ కోటి కి వినతి పత్రం అందజేశారు. గురువారం మండల పరిధిలోని గుడిగానిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమానికి విచ్చేసిన తహసిల్దార్ రామ్ కోటి కి గ్రామ సమీపంలో తమ స్వలాభాల కోసం నిర్మిస్తున్న కోళ్ల ఫారం నిర్మాణ పనుల వల్ల దోమలు ఈగలు, దుర్వాసనలు వెదజల్లి ప్రజలకు వివిధ రోగాలు వచ్చే ప్రమాదం ఉందని.. ప్రజలకు ముప్పు వాటిల్లె విధంగా గ్రామ సమీపంలో నిర్మిస్తున్న కోళ్ల ఫారం నిర్మాణం పనులను నిలిపివేయాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగ, గ్రామస్తులు ప్రదీప్, మల్లేష్, చిన్నరాజు, శ్రీను, రాములు, మోహన్, శేఖర్ రెడ్డి, వీరాస్వామి, జంగయ్య, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

10/10 సాధించిన ప్రతి విద్యార్థికి మొబైల్ ఫోన్

- జిల్లా కలెక్టర్ విద్యార్థులతో సహపంక్తి భోజనం,
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ - కొల్లాపూర్

మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై భోజనం చేయడమే కాకుండా, వారి అభ్యాస పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం, వారి సమస్యలు తెలుసుకోవడం ద్వారా, ఆచరణాత్మక పరిష్కారాలను సూచించినారు. అంతేకాకుండా, భోజనం తయారుచేసే సిబ్బందిని వ్యక్తిగతంగా ప్రశంసించడం ద్వారా వారు చేసే సేవకు గౌరవం చూపించారు. విద్యార్థుల కోసం ప్రతిరోజూ రుచికరమైన పోషకమైన భోజనం అందించాల్సిందిగా



వంట సిబ్బందిని ప్రోత్సహించడం, ముఖ్యంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు మొబైల్ ఫోన్ బహుమతిగా అందజేస్తానని హామీ ఇచ్చి, విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించ డానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సా హాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించ ిడానికి ఉపయోగపడుతుందన్నారు.కలెక్టర్ విద్యార్థులకు కష్టపడి చదువుకోవడం ద్వారా తమ కుటుంబానికి, పాఠశాలకు, మరియు కొల్లాపూర్ ప్రాంతానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఇలా విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా, వారి భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని తెలిపారు. అధికారుల సందర్శన ద్వారా విద్యార్థులు మాత్రమే కాకుండా పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మరియు సమాజానికి సానుకూలమైన మార్పులను తీసుకురాగలదని సూచించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విజయం కోసం మరింత మెరుగైన వసతులు కల్పించడంపై చర్చ జరిపిన కలెక్టర్, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలను పరిశీలించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉండే సౌకర్యాల ప్రాముఖ్యతను పాఠశాల సిబ్బందికి వివరించి, మెరుగైన ఫలితాలను సాధించేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ బన్సీలాల్ తహసిల్దార్ విష్ణువర్ధన్ రావు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ



బిజినేపల్లి : మండలంలోని బాలుర సాంఘీక గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని గురువారం రాత్రి నాగర్ కర్నూల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన పరిశీలించారు. టీచర్స్ మెస్ కమిటీతో భోజనం ఎలా ఉందో ఆరా తీశారు. బియాన్ని పరిశీలించి, బియ్యం స్టాక్ రిజిస్టర్‌ను చెక్ చేశారు. వండే బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని వంట ఏజెన్సీకి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. భవిష్యత్‌లో ఏం కావాలనుకుంటున్నారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో ఏ వైనా సమస్యలుంటే నివేదిక ఇవ్వాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశి ంచారు. పాఠశాలలో చదువులు, వసతులు, సమస్యలు తదితర అంశా లను నిశితంగా ఆయన పరిశీలించారు.అనంతరం విద్యార్థు లతో కలిసి పాఠశాలలోనే రాత్రి బస చేయ నున్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో జీ కథలప్ప ,పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్

నవతెలంగాణ - ఊరుకొండ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రామ్ కోటి అన్నారు. గురువారం ఊర్కొండ మండల పరిధిలోని ఇప్పపహాడ్, గుండ్ల గుంటపల్లి, బొమ్మరాసిపల్లి, గుడిగానిపల్లి, తిమ్మన్నపల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. పథకాల అమలుకు గ్రామ సభల్లో అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు సాధ్యమవుతుందన్నారు. గ్రామస్తులు సహకారించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.